# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,166 | పేజీలు -12 | బుధవారం - 15 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-







## బిహార్ సీఎం పదవికి నితీశ్ కుమార్ రాజీనామా



పట్నా: బిహార్ సీఎం పదవికి నితీశ్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. బిహార్ గవర్నర్‌కు ఆయన రాజీనామా సమర్పించారు. క్యాబినెట్‌ను రద్దు చేస్తూ నితీశ్ నిర్ణయం తీసుకున్నారు. దాదాపు 21 ఏళ్ల పాటు సీఎం పదవిలో కొనసాగారు నితీశ్. ఇటీవలే ఆయన రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పని చేసిందని నితీశ్ కుమార్ రాజీనామా తర్వాత ఎక్స్‌లో తెలిపారు. మిగతా.. 2లో

## బిహార్ కొత్త సీఎం ఈయనే.. అధికారిక ప్రకటన




పట్నా: బిహార్ సీఎంగా నితీశ్ కుమార్ మంగళవారం రాజీనామా చేయడంతో కొత్త ముఖ్యమంత్రిగా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి, బీజేపీ నేత సామ్రాట్ చౌదరి పేరును ఎన్డీఏ ప్రకటించింది. పట్నాలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ శాసనసభ పక్ష నాయకుడిగా సామ్రాట్ చౌదరిని ఎన్నుకున్నారు. సామ్రాట్ చౌదరి బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేసుకోనున్నారు. త్వరలో గవర్నర్‌ను కలిసి తదుపరి ప్రభుత్వం ఏర్పాటుకు విజ్ఞప్తి చేయనున్నారు. బుధవారం ఏప్రిల్ 15న సీఎంగా సామ్రాట్ చౌదరి బాధ్యతల

## స్టాలిన్ 'ఫైనల్ వార్నింగ్' కు కౌంటర్ ఇచ్చిన అన్నామలై




ఢిల్లీ: నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియపైతమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కేంద్రాన్ని ఉద్దేశిస్తూ చేసిన 'ఫైనల్ వార్నింగ్' ప్రకటనపై తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె. అన్నామలై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టించేందుకే స్టాలిన్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, కేంద్రంపై ఆయన చేసిన హెచ్చరికలు ఏమాత్రం సరికాదని మంగళవారం ఘాటుగా స్పందించారు.

# ఐలాపూర్ హైడ్రా కూల్చివేతలపై గందరగోళం

హైడ్రా చేపట్టిన కూల్చివేతలపై తీవ్ర గందరగోళం

ఐలాపూర్‌లో ఓ భారీ భవనంపై కూల్చివేతపై కోర్టు స్టే

తదుపరి విచారణ ఈ నెల 20కి వాయిదా




హైదరాబాద్/సంగారెడ్డి: అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో హైడ్రా చేపట్టిన కూల్చివేతలపై తీవ్ర గందరగోళం నెలకొంది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత దాకా ఆపరేషన్ నిలిపివేయాలని తెలంగాణ హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. అయినప్పటికీ కూల్చివేతలు కొనసాగిస్తామని హైడ్రా అంటోంది. ఐలాపూర్‌లో ఓ భారీ భవనంపై కూల్చివేతపై కోర్టు


# మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపాదించిన ప్రొరేటా ప్రకారం నియోజకవర్గాల పెంపు జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోవడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, మహిళల సీట్ల సంఖ్య తగ్గి ఆ వర్గాలు నష్టపోతాయని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఆందోళన వ్యక్తం చేశారు. అంతిమ లక్ష్యం రాజ్యాధికారం సాధించడమే అన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి ఆలోచనలకు విఘాతం కలుగుతున్న సందర్భంలో దళితులు, మేధావులు ఈ విషయంపై ఆలోచనలు చేయాలని పిలుపునిచ్చారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి గారు, మంత్రులు ప్రజాప్రతినిధులతో కలిసి ట్యాంక్‌బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. "పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించి సమాజంలో సమాన విలువ, గౌరవం కల్పించిన నాయకుడు అంబేద్కర్ గారు. మహిళా రిజర్వేషన్లతో నియోజకవర్గాల పెంపును ముడిపెట్టి కలగాపులగం చేయాలని ప్రయత్నిస్తున్నారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతోంది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పెంపు అని మొదట ప్రస్తావించారు. అభివృద్ధి చెందిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని అభ్యంతరం వ్యక్తం చేస్తే దామాషా ప్రకారం 50 శాతం పెంచుతామని చెబుతున్నారు. ఆ ప్రాతిపదిక ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య అంతరాలను పెంచుతుంది. దక్షిణాదిలో సీట్లు తగ్గడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, మహిళలకు రిజర్వుడు సీట్లు తగ్గుతాయి. ఏ లెక్కన దక్షిణాది కోటాను తగ్గిస్తారు" అని ముఖ్యమంత్రి గారు ప్రశ్నించారు. "మహిళా రిజర్వేషన్ల పెంపుపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. చెప్పిన మాటపై నిలబడే ప్రభుత్వం మాది. చెప్పిన మాట ప్రకారం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేసి చూపించిన రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే. కులగణన చేస్తామని చెప్పాం. చేసి చూపించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. మంచి పనికి తెలంగాణ ప్రభుత్వం ముందుంటుంది. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి చెప్పిన మాటలు ఆచరణలోకి రావాలంటే మన సీట్లను సాధించుకోవాలి. అప్పుడే మన హక్కుల కోసం మాట్లాడగలం. మేధావులు ఆలోచన చేయాలి" అని కోరారు. దళితులు, గిరిజనులు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు కల్పించవచ్చని మార్గదర్శకం చేసిన మహానాయకుడు అంబేద్కర్ గారు. విద్య ఒక్కటే అన్ని సమస్యల నుంచి మనల్ని విముక్తి చేస్తుందని, జీవితాల్లో వెలుగులు నింపుతుందని, సమాజంలో సరైన గౌరవం దక్కుతుందని బలంగా విశ్వసించారు. అంబేద్కర్ గారి ఆలోచనే ప్రజాపాలన విధానం. రక్తం చిందించకుండా శాంతితో యుద్ధాన్ని గెలవొచ్చని మహాత్మగాంధీ గారు ప్రపంచ దేశాలకు చాటిచెబితే, ఆ దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పరిపాలించవచ్చని నిరూపించిన వారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు. ఈ దేశానికి మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ గారు జోడించిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైంది. మిగతా.. 2లో

## ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: ఢిల్లీ-డెహ్రాడూన్ మధ్య ఎక్స్‌ప్రెస్‌వే ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. సుమారు 11,868 కోట్లతో చేపట్టిన ఆ ప్రాజెక్టులో భాగంగా 212 కిలోమీటర్ల మేర ఎక్స్‌ప్రెస్ వే నిర్మించారు. ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనామిక్ కారిడార్‌గా కూడా పిలుస్తున్న ఈ మార్గం చార్‌ధామ్ యాత్రికులకు కీలకమార్గం కానున్నది. ఢిల్లీ-డెహ్రాడూన్ ఆర్థిక కారిడార్ ఢిల్లీ, డెహ్రాడూన్ మధ్య ప్రయాణ సమయాన్ని 6 గంటలకు పైగా నుండి సుమారు 2.5 గంటలకు తగ్గిస్తుంది. మానవ-జంతు సంఘర్షణను గణనీయంగా తగ్గించే లక్ష్యంతో దీనిని అనేక అత్యాధునిక ఫీచర్లతో రూపొందించారు. ఈ ప్రాజెక్టులో 12 కిలోమీటర్ల పొడవైన వన్యప్రాణుల ఎలివేటెడ్ కారిడార్ కూడా ఉంది. ఇది ఆసియాలోనే అత్యంత పొడవైన వాటిలో ఒకటి. దీని ప్రారంభోత్సవానికి ముందు ప్రధానమంత్రి డెహ్రాడూన్ సమీపంలోని మా దాత్ కాళీ ఆలయాన్ని సందర్శించి, అక్కడ ప్రార్థనలు చేశారు. వేగవంతమైన ప్రయాణం, మెరుగైన కనెక్టివిటీ ఫీచర్లతో కొత్తగా ప్రారంభించిన ఈ కారిడార్ ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ ,ఉత్తరాఖండ్ గుండా వెళుతుంది. ఆరు లేన్ల ఎక్స్‌ప్రెస్‌వేగా నిర్మించిన ఈ కారిడార్ సులభమైన, హై-స్పీడ్ ప్రయాణాన్ని అందిస్తుంది.



## కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ: కేటీఆర్ కీలక ప్రకటన




## రేవంత్ వ్యాఖ్యలు అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకం: కిషన్ రెడ్డి




కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ


దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా

రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు

అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు

ఢిల్లీ,: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి: ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ



'నారీ శక్తి వందన్ అధినియం'పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ముందడుగు

అమరావతి: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం'పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ముందడుగు వేశారు. ఈ చారిత్రక బిల్లుకు సంపూర్ణ మద్దతు కూడగట్టే లక్ష్యంతో మిగతా.. 2లో

## ఇలా చేస్తే అమరావతికి తిరుగుండదు.. ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి కీలక సూచనలు





- అమరావతి నిర్మాణంపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు
- రాజధాని నగరం అప్పులతో కాకుండా బలంతో ఎదగాలని ఆయన అభిప్రాయపడ్డారు
- ఆదాయం రాని ప్రాజెక్టులకు రుణాలు తేవడం మంచిది కాదు
- ఖర్చు చేసే ప్రతి రూపాయి, భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలపై పెను భారం







## బిహార్ సీఎం పదవికి నితీశ్ కుమార్ రాజీనామా

మొదటి పేజి తరువాయి

అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పని చేసిందని నితీశ్ కుమార్ రాజీనామా తర్వాత ఎక్స్‌లో తెలిపారు. "హిందువులు, ముస్లింలు, ఉన్నత వర్ణాలు, వెనుకబడిన వర్గాలు, అత్యంత వెనుకబడిన వర్గాలు, దళితులు, మహాదళితులు.. ఇలా ప్రతి ఒక్కరి కోసం మా ప్రభుత్వం పనిచేసింది. విద్య, ఆరోగ్యం, రహదారులు, విద్యుత్, వ్యవసాయం వంటి ప్రతి రంగంలో అభివృద్ధి పనులు జరిగాయి. మహిళలు, యువత కోసం ఎంతో చేశాం" అని నితీశ్ చెప్పారు. కాగా, నితీశ్ కుమార్ మంగళవారం క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. నితీశ్ కుమార్ క్యాబినెట్‌కు ఇదే చివరి సమావేశం.

సీఎంగా సామ్రాట్ చౌదరి?

బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి, బీజేపీ నేత సామ్రాట్ చౌదరి బుధవారం (ఏప్రిల్ 15న) బాధ్యతలు చేపట్టే ఛాన్స్ ఉంది. నితీశ్ శాసన మండలి సభ్యత్వానికి గత నెల 30న రాజీనామా చేశారు. ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యాలయం ఇటీవల ఓ ప్రకటన విడుదల చేసింది. కేంద్ర మంత్రి, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను బిహార్‌లో శాసనసభ పక్ష నాయకుడిని ఎన్నుకునేందుకు కేంద్ర పరిశీలకుడిగా నియమించినట్లు తెలిపింది. జేడీయూ సీనియర్ నేత విజయ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ.. "బీజేపీ సిఫారసుపై ఎన్డీఏ కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకుంటుంది, ఇందులో బీజేపీకి పెద్ద పాత్ర ఉంది" అని అన్నారు. జేడీయూ వర్కింగ్ ప??రెసిడెంట్, రాజ్యసభ సభ్యుడు సంజయ్ కుమార్ ఝా ఇటీవల మాట్లాడుతూ.. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవిలో లేకపోయినా, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన కృషి కొనసాగుతుందని తెలిపారు. గత బిహార్ ఎన్నికల్లో నితీశ్ కుమార్ నాయకత్వంలో, ఎన్డీఏ మద్దతుతో పార్టీ పోటీ చేసిందని తెలిపారు. కొత్త ప్రభుత్వం నితీశ్ విధానాలను, పాలనా మోడల్‌ను కొనసాగిస్తుందని అన్నారు.

## బిహార్ కొత్త సీఎం ఈయనే.. అధికారిక ప్రకటన

మొదటి పేజి తరువాయి

త్వరలో గవర్నర్‌ను కలిసి తదుపరి ప్రభుత్వం ఏర్పాటుకు విజ్ఞప్తి చేయనున్నారు. బుధవారం ఏప్రిల్ 15న సీఎంగా సామ్రాట్ చౌదరి బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.

సామ్రాట్ చౌదరి ఎవరు?

సామ్రాట్ చౌదరి 1968 నవంబర్ 16న ముంగేర్ జిల్లాలో జన్మించారు. ఆయనకు బలమైన రాజకీయ వారసత్వం ఉంది. ఆయన తండ్రి శకుని చౌదరి తారాపూర్ నియోజకవర్గం నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన తల్లి పార్వతీ దేవి 1998లో అదే స్థానంలో అప్పటి సమతా పార్టీ తరఫున గెలిచారు. గత 12 ఎన్నికల్లో 9 సార్లు తండ్రి, తల్లి, కుమారుడు కలిసి ఆ స్థానంలో గెలిచారు. సామ్రాట్ చౌదరికి 57 ఏళ్లు 1990లో రాజకీయ ప్రవేశం చేశారు. 1999లో లాలూ ప్రసాద్ యాదవ్ భార్య రబ్రీదేవి ప్రభుత్వం నడిపిన సమయంలో, బీజేపీ మిత్రపక్షంగా ఉన్నప్పుడు సామ్రాట్ వ్యవసాయ మంత్రి అయ్యారు. 2000, 2010 ఎన్నికల్లో పర్బట్టా అసెంబ్లీ స్థానంలో గెలిచారు. 2010లో బీజేపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చీఫ్ విప్‌గా ఉన్నారు. 2023 మార్చి నుంచి 2024 జూలై వరకు బీజేపీ బిహార్ యూనిట్ అధ్యక్షుడిగా పనిచేశారు. రాష్ట్రంలో క్రీడలు, ఆర్థిక, పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి-గృహ నిర్మాణ శాఖల మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించారు.

సీఎం రేసులో కీలక నేతలు

సీఎం పదవికి అవసరమైన రాజకీయ, పరిపాలనా అనుభవం ఆయనకు ఉంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాలు వంటి అన్ని అంశాల్లో అనుభవం ఉంది. ఆయన కుశ్వాహా సామాజిక వర్గానికి చెందినవారు. ఇది రాష్ట్ర జనాభాలో సుమారు 4.3 శాతం. బిహార్‌లో యాదవుల తర్వాత అతిపెద్ద ఓబీసీ వర్గం ఇదే.

## స్టాలిన్ 'ఫైనల్ వార్నింగ్' కు కౌంటర్ ఇచ్చిన అన్నామలై

మొదటి పేజి తరువాయి

ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టించేందుకే స్టాలిన్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, కేంద్రంపై ఆయన చేసిన హెచ్చరికలు ఏమాత్రం సరికాదని మంగళవారం ఘాటుగా స్పందించారు. ఈ విషయంలో ప్రధాని మోదీ ప్రభుత్వం అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్తుందని, స్టాలిన్ ఆందోళనలు నిరాధారమైనవని కొట్టిపారేశారు. ఏప్రిల్ 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ రాజకీయ వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సమావేశాల్లో మహిళలకు పార్లమెంటులో మూడింట ఒక వంతు రిజర్వేషన్లు కల్పించే "నారీ శక్తి వందన్ అధినియమ్" సవరణలతో పాటు, ప్రతిపాదిత డీలిమిటేషన్ బిల్లుపై చర్చ జరగనుంది. ఈ క్రమంలోనే సీఎం స్టాలిన్ ఒక వీడియో సందేశం విడుదల చేశారు. పునర్విభజన ప్రక్రియ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కేంద్రం మార్గదర్శకాలకు అనుగుణంగా జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన తమిళనాడు వంటి రాష్ట్రాలు ఇప్పుడు నష్టపోయే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. ఒకవేళ తమ ప్రయోజనాలకు భంగం వాటిల్లితే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంపై కూడా ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. స్టాలిన్ వ్యాఖ్యలపై అన్నామలై తీవ్రంగా స్పందించారు. "ముఖ్యమంత్రి ప్రజల మనసుల్లో విభేదాలు సృష్టించి, భయాన్ని నూరిపోయాలని చూడటం చాలా దురదృష్టకరం. తమిళనాడు మళ్లీ 1960ల నాటి పరిస్థితులకు వెళుతుందని, ప్రధానిని బెదిరించేలా ఆయన ఉపయోగించిన భాష ఆమోదయోగ్యం కాదు" అని అన్నామలై అన్నారు. ప్రధాని మోదీ అందరినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు ఎంతో కృషి చేశారని తెలిపారు. డీలిమిటేషన్ పెంపు పూర్తిగా జనాభా ఆధారంగా ఉంటుందని కేంద్రం ఎక్కడా చెప్పలేదని అన్నామలై స్పష్టం చేశారు. "తమిళనాడు ముఖ్యమంత్రి సమస్య ఏంటి? మేం ఎక్కడా జనాభా ఆధారంగానే పెంపు ఉంటుందని చెప్పలేదు. అందరినీ కలుపుకొనిపోతామని చెప్పాం. ఏడాది క్రితం కోయంబత్తూరులో కేంద్ర హోంమంత్రి మాట్లాడుతూ.. పెంపు ప్రో-రాటా (అనుపాత) పద్ధతిలో ఉంటుందని, తద్వారా ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని హామీ ఇచ్చారు. అయినప్పటికీ, సీఎం స్టాలిన్ ఇలాంటి వీడియో విడుదల చేయడం ఆయన రాజ్యాంగంపై చేసిన ప్రమాణానికి విరుద్ధం" అని అన్నామలై విమర్శించారు.

ఏమిటీ 'ప్రో-రాటా' విధానం? కేంద్రం ఏం చెబుతోందంటే...!

సాధారణంగా నియోజకవర్గాల పునర్విభజన తాజా జనాభా లెక్కల ఆధారంగా జరగాలి. కానీ, 'ప్రో-రాటా' విధానంలో అలా కాకుండా, ప్రస్తుతం ఏ రాష్ట్రానికి ఎన్ని సీట్లు ఉన్నాయో అదే నిష్పత్తిలో కొత్త సీట్లను పెంచుతారు. ఉదాహరణకు, అన్ని రాష్ట్రాలకు ఏకరీతిగా 50 శాతం సీట్లు పెంచితే, 80 సీట్లున్న ఉత్తరప్రదేశ్‌కు 120, 39 సీట్లున్న తమిళనాడుకు దాదాపు 59 సీట్లు వస్తాయి. జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసి నష్టపోతామని భావిస్తున్న దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను తగ్గించేందుకే కేంద్రం ఈ ఫార్ములాను పరిశీలిస్తున్నట్లు చెబుతోంది.

## ఐలాపూర్ హైడ్రా కూల్చివేతలపై గందరగోళం

మొదటి పేజి తరువాయి

ఐలాపూర్‌లో ఓ భారీ భవనంపై కూల్చివేతపై కోర్టు సోమవారం స్టే ఆర్డర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే.. భవనం పూర్తిగా కూల్చకుండా వదిలేసింది హైడ్రా. కూల్చకుండా వదిలేస్తే పక్కన ఉన్న భవనంపై పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దీంతో పూర్తిగా కూల్చాల్సిందేనని అంటున్నారు. కానీ.. హైడ్రా చర్య కోర్టు ధిక్కరణ(కంటెంప్ట్ ఆఫ్ కోర్టు) కిందకే వస్తుందని బాధితులు చెబుతున్నారు. ఒకవేళ మొండిగా కూల్చివేతలు మొదలుపెడితే మరోసారి న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెబుతున్నారు.

ఏం జరిగిందంటే..

శనివారం అమీన్‌పూర్ మండల పరిధిలో పలు చోట్ల అక్రమ కట్టడాలను కూల్చేసింది హైడ్రా. ఆ సమయంలోనూ విపరీతమైన గందరగోళం నెలకొంది. కోర్టు ఆదేశాలతో కూల్చివేత ఆగిందని కాసేపు.. హైడ్రానే కావాలని కాసేపు కూల్చివేతలు ఆపిందని.. ఇలా రకరకాల ప్రచారం జరిగింది. ఈలోపు ఐలాపూర్ కూల్చివేతలపై ఓ వృద్ధుడు హైకోర్టును ఆశ్రయించారు. మధ్యంతర ఉత్తర్వులు ఉన్నా కూడా పట్టించుకోకుండా కూల్చివేతకు దిగారని పేర్కొన్నారు. అయితే.. హైడ్రా తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) వాదిస్తూ.. కోర్టు ఇచ్చిన డిక్రీని అడ్డుపెట్టుకుని ఐలాపూర్‌లో పలు సర్వే నంబర్లలోని వెయ్యి ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని.. హైడ్రా కూల్చివేసిన భవనం ప్రభుత్వ భూమిలో నిర్మించిందేనని.. పైగా ఆ భవనానికి విద్యుత్, నిర్మాణ అనుమతులు లేవని వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న కోర్టు.. తాము తదుపరి ఆదేశాలిచ్చే వరకు జలాశయాలు, నాలాలు, పార్కులు, ఆక్రమణల తొలగింపు, ప్రజా రహదారుల పునరుద్ధరణ మినహా అనధికార నిర్మాణాల కూల్చివేత లేదంటే తొలగింపునకు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టవద్దని ఆదేశించింది. తదుపరి విచారణ ఈ నెల 20కి వాయిదా వేసింది.

## కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ – కేటీఆర్ కీలక ప్రకటన

హైదరాబాద్: వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించింది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాబోయే పోరాటాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అధినేత కేసీఆర్ హాజరుకానున్నారని కేటీఆర్ తెలిపారు. అనంతరం ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించబోతున్నట్టు వెల్లడించారు. మే, జూన్ నెలల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై తొలుత దృష్టి సారించబోతున్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఏయే ప్రాంతాల్లో ఏయే హామీలు ఇచ్చారో, తిరిగి అదే ప్రాంతాల్లో సభలు పెట్టి ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయాల కోసమే వాడుకుందని మండిపడ్డారు. అంబేద్కర్ పార్లమెంటుకు వెళ్లకుండా అడ్డుకోవడమే కాకుండా, ఆయనకు భారతరత్న ఇవ్వడంలోనూ, పార్లమెంటులో ఫొటో పెట్టడంలోనూ కాంగ్రెస్ నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించకుండా గేట్లు వేస్తే, తాము హెచ్చరించిన తర్వాతే గేట్లు తెరుచుకున్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీలు మోసపోయారని, వెయ్యికి పైగా గురుకులాల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అరాచక పాలనపై బీఆర్ఎస్ గట్టిగా నిలదీస్తుందని అన్నారు.

## మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

మొదటి పేజి తరువాయి



భారత రాజ్యాంగంలో అంబేద్కర్ గారు జోడించిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైంది. తెలంగాణ ఉద్యమంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలే ముందు భాగంలో నిలిచి పోరాటం చేశారు. ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన గద్దరన్న, మారుమూల పల్లెల్లో జయ జయహే తెలంగాణను మారుమోగించిన అందెశ్రీ గార్లను" ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు స్మరించుకున్నారు. దళిత, గిరిజన సామాజిక వర్గానికి మంత్రిపదవులు, ఇతర పదవులు, అధికారులకు ప్రాధాన్యత విషయాల్లో గత ప్రభుత్వాలకు, ప్రజాప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతను పోల్చుకోవాలని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలోనే అత్యధిక ప్రాధాన్యత దక్కిందని అనేక ఉదాహరణలు చెప్పారు. కులాల మధ్యన విభజన జరుగుతుందని, సమాజంలో మరింతగా అంతరాలు పెరుగుతున్నాయని ఆలోచన చేసి ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. దేశానికి భవిష్యత్తును అందించే దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల పేదలకు నాణ్యమైన విద్య అందడం లేదని, నాణ్యమైన విద్యను అందించడానికి అంబేద్కర్ గారి ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. "రాష్ట్రంలో ఇచ్చిన 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లలో అత్యధికంగా దళితులకు ఇచ్చాం. 67 వేల ప్రభుత్వ ఉద్యోగాలు నియమిస్తే అందులో 87 శాతం ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు ఉద్యోగాలొచ్చాయి. సివిల్ సర్వీసెస్ లో ప్రోత్సహించాలని రాజీవ్ గాంధీ అభయహస్తం కింద ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఒకవైపు అప్పులు, తప్పులను సవరిస్తూనే రాష్ట్రంలో పరిపాలనను చక్కబెడుతూ ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నాం. అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి అందించాలన్న మంచి లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఈ ప్రభుత్వం మనది. ప్రజల కోసం అందిస్తున్న ప్రజాపాలనను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉంది" అని ముఖ్యమంత్రి గారు కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు, ధనసరి అనసూయ సీతక్క గారు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారితో పాటు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## రేవంత్ వ్యాఖ్యలు అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకం: కిషన్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు.

వారు ఎక్కడి నుంచి పోటీ చేశారు..?

లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..? అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు.

రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలి..

దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు.

## సీడబ్ల్యూసీలో పార్లమెంటు వ్యూహాలపై అగ్ర నేతల చర్చ

మొదటి పేజి తరువాయి




తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు.

చర్చకు రానున్న ప్రధాన అంశాలు..

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది.

మహిళా రిజర్వేషన్ బిల్లు: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు.

నియోజకవర్గాల పునర్విభజన: 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు.

పశ్చిమాసియా సంక్షోభం: అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు.

పార్లమెంటు వ్యూహం: కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు.

రాజకీయ ప్రాధాన్యం


రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ జఔజ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది.

ఎన్నికల ప్రయోజనాల కోసమే పార్లమెంట్ సమావేశాలు: మల్లికార్జున ఖర్గే

సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

## క్వాంటంతో డీప్ టెక్ రంగంలో సీఎం చంద్రబాబు ముందడుగు -కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ కార్యదర్శి ప్రశంస

మొదటి పేజి తరువాయి



క్వాంటం కంప్యూటర్ హార్డ్‌వేర్ తయారీ, సర్టిఫికేషన్‌లో ఈ రిఫరెన్స్ ఫెసిలిటీలు ఒక బెంచ్‌మార్క్‌గా నిలుస్తాయని, నేషనల్ క్వాంటం మిషన్‌ను మరింత ముందుకు తీసుకువెళ్తాయని ఆయన తెలిపారు. కేవలం ఉపకరణాలు మాత్రమే కాకుండా, క్వాంటం కంప్యూటింగ్ ద్వారా కమ్యూనికేషన్, ఫైనాన్స్, డిజైన్లు, ప్రెసిషన్ సెన్సింగ్ వంటి కీలక రంగాల్లో నూతన ఆవిష్కరణలు రావాల్సి ఉందని ఆకాంక్షించారు. ఈ రంగంలో మానవ నైపుణ్యాలను పెంచేందుకు జాతీయ స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయని, క్వాంటం నిపుణులను తయారు చేయడంలో ఏపీ ముందంజలో ఉండటం అభినందనీయమని అన్నారు. ప్రైవేటు రంగంలో జరిగే పరిశోధనల కోసం నేషనల్ క్వాంటం మిషన్ ద్వారా ప్రత్యేక నిధి కేటాయిస్తున్నట్లు వెల్లడించారు.

చంద్రబాబు వేగాన్ని దేశమంతా అందుకోవాలి: అజయ్ కుమార్ సూద్

ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా ప్రసంగించిన కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక సలహాదారు అజయ్ కుమార్ సూద్, ముఖ్యమంత్రి చంద్రబాబును "విజనరీ సీఎం"గా అభివర్ణించారు. క్వాంటం రిఫరెన్స్ టెస్ట్ ఫెసిలిటీల ద్వారా చంద్రబాబు క్వాంటం రంగంలో విప్లవాన్ని అందిపుచ్చుకున్నారని కొనియాడారు. క్వాంటం టెక్నాలజీలో స్వయం సమృద్ధి సాధించడంలో ఇది కీలకమైన ముందడుగని, భవిష్యత్తులో అమరావతి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం రంగాల్లో దేశానికి హబ్‌గా మారుతుందని జోస్యం చెప్పారు. టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో సీఎం చంద్రబాబు చూపిస్తున్న వేగం దేశవ్యాప్తంగా ప్రతిఫలించాలని ఆకాంక్షించారు. ఐటీ రంగంలో ప్రపంచానికి మన సత్తా చాటినట్లే, క్వాంటం రంగంలోనూ నిపుణులను సత్వరం సిద్ధం చేసుకోవాలని సూచించారు. అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ కీలక ముందడుగు వేసిందని, ఈ ప్రయాణాన్ని సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ డెవలప్‌మెంట్‌తో పాటు ఇతర ఆవిష్కరణలకు కూడా విస్తరించాలని కోరారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ

ఈ చారిత్రక బిల్లుకు సంపూర్ణ మద్దతు కూడగట్టే లక్ష్యంతో ఆయన రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు మంగళవారం లేఖ రాశారు. రాబోయే 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లు అమల్లోకి తీసుకురావాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షను అందరూ కలిసికట్టుగా బలపరచాలని తన లేఖలో చంద్రబాబు గట్టిగా విజ్ఞప్తి చేశారు. ఈ నెల 16న పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని చంద్రబాబు తన లేఖలో అభిప్రాయపడ్డారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై విస్తృతంగా చర్చలు జరిగాయి. త్వరితగతిన ఈ చారిత్రక చట్టం అమల్లోకి రావాలన్న ఏకాభిప్రాయం కూడా నాడు వ్యక్తమైంది. ఇందులో భాగంగా 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు కావాలన్న ప్రధాని నరేంద్ర మోదీ గారి ఆకాంక్షకు మనందరం మద్దతు పలుకుదాం" అని ఆయన కోరారు. ఈ అంశం రాజకీయాలకు అతీతమైనదని, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని చంద్రబాబు స్పష్టం చేశారు. "మహిళా రిజర్వేషన్ పై అంతా ఒకే స్వరం వినిపించాలని ఆడబిడ్డల తరుపున బాధ్యతతో ఈ లేఖ రాస్తున్నాను. మన ఇంటి ఆడబిడ్డలను, మన దేశ మహిళలను గౌరవించుకునే ఈ అవకాశాన్ని మనందరం అదృష్టంగా భావిద్దాం. ఈ పవిత్ర ఘట్టంలో భాగస్వామి అయ్యే సందర్భాన్ని ఎవరూ వదులుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమదైన ముద్ర వేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 'నారీ శక్తి వందన్ అధినియమ్' కేవలం మహిళా సాధికారతకే కాకుండా, యావత్ దేశ ఉన్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భరతమాతను పూజించే మన దేశంలో, నారీ శక్తికి వందనం పలికే ఈ గొప్ప క్షణాలకు 140 కోట్ల మంది భారతీయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని చేకూర్చడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని సమష్టిగా బలపరచాలని చంద్రబాబు తన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

## దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర... జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

ప్రత్యేక అవసరాలు గల 21 మంది దివ్యాంగ విద్యార్థుల బృందం చేపట్టనున్న నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి లోకేశ్ మంగళవారం ఉండవల్లిలోని తన నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులతో ఇలాంటి సాహసయాత్ర నిర్వహించడం దేశంలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ నెల ఏప్రిల్ 15 నుంచి 30వ తేదీ వరకు 16 రోజుల పాటు ఈ సాహసయాత్ర కొనసాగనుంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 21 మంది విద్యార్థులు (8 మంది బాలికలతో సహా) ఈ బృందంలో ఉన్నారు. వీరంతా సముద్ర మట్టానికి 5,364 మీటర్ల ఎత్తులో ఉన్న ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించనున్నారు. ఏప్రిల్ 15న మధ్యాహ్నం ఈ బృందం నేపాల్ రాజధాని ఖాట్మండూకు చేరుకొని, అక్కడి నుంచి తమ యాత్రను ప్రారంభిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై ముఖాముఖి నిర్వహించారు. వారిలో స్ఫూర్తి నింపుతూ, "ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులుగా మీరు ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు వెళ్లడం చాలా ఆసక్తిగా, గర్వంగా ఉంది. సాధారణ వ్యక్తులలో లేని కృషి, పట్టుదల మీలో ఉన్నాయి. జీవితంలో మీరు ఎన్నో అవమానాలు, మాటలు ఎదుర్కొని ఉంటారు. వాటన్నింటినీ అధిగమించి ఈ స్థాయికి రావడం అభినందనీయం. మనలో ఉన్న కసి, పట్టుదలే మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి" అని అన్నారు. "మీలాంటి వారిని ప్రోత్సహిస్తే సమాజంలో కూడా గొప్ప మార్పు వస్తుంది. ఈ కార్యక్రమాన్ని నేను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. మా కుటుంబంలో కూడా ఒకరు మాట తడబాటుతో ఇబ్బంది పడ్డారు. ఎంతోమంది ఎగతాళి చేశారు. దేవుడు ప్రతి కుటుంబానికి ఒక పరీక్ష పెడతాడు, దానిని జయించే శక్తిని కూడా ఇస్తాడు. ఆ శక్తి మీ అందరిలో ఉంది. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించండి. సమాజం మిమ్మల్ని గౌరవించేలా, సొంత పిల్లల్లా చూసుకునేలా మీరు ఎదగాలి" అని లోకేశ్ పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. "ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు గారు చెప్పినట్టు 'అమ్మకు చెప్పలేని పని చేయవద్దు' అనే మాటను జీవితాంతం గుర్తుంచుకోండి. నా జీవితంలో కూడా ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు ఎంతో సాయం చేశారు. అదేవిధంగా మీరు కూడా సమాజానికి తిరిగి సేవ చేయాలి. కనీసం 10 మందికి సాయపడాలి. మిమ్మల్ని చిన్నచూపు చూడాలంటే భయపడేలా మీ కృషితో, పట్టుదలతో సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని మంత్రి ఉద్బోధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్య, దివ్యాంగుల ప్రోత్సాహం, అభ్యసన ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులను అభినందించి, వారితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

## ఇలా చేస్తే అమరావతికి తిరుగుండదు.. ప్రభుత్వానికి విజయసాయిరెడ్డి కీలక సూచనలు

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజధానిపై కొత్త ప్రభుత్వం కసరత్తు చేస్తున్న వేళ, ఆయన సోషల్ మీడియా వేదికగా కొన్ని కీలక సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. అప్పుల డబ్బుతో, గొప్ప భ్రమలతో రాజధానిని రాత్రికి రాత్రే నిర్మించలేరని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి చారిత్రక నగరాల నిర్మాణాన్ని గుర్తుచేశారు. 1537లో కెంపె గౌడ స్థాపించిన బెంగళూరు, 1591లో కులీ కుతుబ్ షా నిర్మించిన హైదరాబాద్, 1639లో బ్రిటిష్ వారి ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న చెన్నై మహానగరాలుగా మారడానికి వందల సంవత్సరాలు పట్టిందని విశ్లేషించారు. ఈ నగరాలను హడావిడిగా నిర్మించలేదని, అవి తరతరాలుగా సహజసిద్ధంగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం విషయంలో కూడా ఇదే విధానం అవసరమని సాయిరెడ్డి సూచించారు. ముందుగా పరిపాలనకు అవసరమైన అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు భవనాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు అవసరమైన నివాస గృహాలను నిర్మించాలని తెలిపారు. ఆ తర్వాత నిర్మాణాలను అక్కడితో ఆపివేసి, ప్రజలు, వ్యాపారాలు, కాలంతో పాటు అమరావతి సహజసిద్ధంగా ఎదిగేందుకు అవకాశం ఇవ్వాలని సలహా ఇచ్చారు. రాజధాని నగరం అప్పులతో కాకుండా బలంతో ఎదగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఆకర్షణీయమైన డిజైన్లు, భారీ మౌలిక సదుపాయాల పేరుతో విచ్చలవిడిగా ఖర్చు చేయడం దార్శనికత కాదని, అది ఆర్థిక దుబారాకు దారితీస్తుందని హెచ్చరించారు. ఈరోజు అనవసరంగా ఖర్చు చేసే ప్రతి రూపాయి, భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలపై పెను భారం మోపుతుందని అన్నారు. ఆదాయం రాని ప్రాజెక్టులకు రుణాలు తేవడం మంచిది కాదని, పరిపాలనకు ఆడంబరమైన నిర్మాణాలు కాకుండా కార్యాచరణ ముఖ్యమని స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఈ విషయంలో జాగ్రత్త వహించకపోతే, అమరావతి ఒక ఆదర్శ రాజధానిగా కాకుండా, ఒక భారీ దుబారా ప్రాంతంగా మిగిలిపోయే ప్రమాదం ఉందని విజయసాయిరెడ్డి హెచ్చరించారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

జనరల్ న్యూస్

బుధవారం -15-ఏప్రిల్-2026

## 18 వ డివిజన్ లో రోడ్ సేఫ్టీ పై అవగాహన



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (లోకల్ గైడ్ )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు నల్లగొండ పట్టణంలోని 18వ డివిజన్ నందు నల్లగొండ టూ టౌన్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం 18వ డివిజన్ కార్పొరేటర్ ఆలకుంట్ల. ఝాన్సీరాణి నాగరత్నం రాజు అధ్యక్షతన మరియు టూ టౌన్ ఎస్ఐ మానస ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి సందర్భంగా మద్యం సేవించి వాహనం నడపకూడదని ,మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని ,హెల్మెట్లు ధరించాలని సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని డివిజన్ ప్రజలకు 18వ డివిజన్ ఆలకుంట్ల ఝాన్సీ రాణి నాగరత్నం రాజు తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, 2 టౌన్ హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు 18వ డివిజన్ ఆఫీసర సాయికిరణ్, డివిజన్ పెద్దలు, యువకులు , అంగన్వాడీ టీచర్లు డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది జరిగింది.

## ఇంటర్ ఫలితాలలో “ఆల్ఫా“ ఆల్ టైం రికార్డ్




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో గత 34 సం॥రాలుగా నల్లగొండ జిల్లాలో తిరుగులేని విజయభేరి మ్రోగిస్తూ, నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాలలో ఆల్ఫా కళాశాల అగ్రస్థానాన్ని ఆక్రమించుకొని జిల్లాలోనే నెం. 1 కళాశాలగా నిలిచింది అని బాదిని రవికుమార్, ప్రిన్సిపాల్ తెలియజేసారు. ఎం ఇ సి, హెచ్ హి సి ,సిఇసి ,ఎంపీసీ, బైపిసి,గ్రూపులలో స్టేట్ ర్యాంక్లు సాధించిన ఘనత ఆల్ఫాకే దక్కింది. మిగతా గ్రూపులలో ( ఎం ఎల్ టి, ఎం పి హెచ్ డబ్ల్యు ఎల్ ఎం అండ్ డిటి, సి ఎస్) కూడా స్టేట్ ర్యాంక్ సాధించి, రాష్ట్రంలోనే ఆల్ఫాను అగ్రగామిగా నిలిపారు. కార్పోరేట్ కళాశాలల చేత సైతం సాధ్యం కాని ఫలితాలను గ్రామీణ ప్రాంత విద్యార్థులతో సుసాధ్యం చేసి నిరూపించిన ఏకైక కళాశాల ఆల్ఫాజూనియర్ కళాశాల అన్నారు.ఇంటర్మీడియట్ విద్యతో పాటు వివిధ పోటీ పరీక్షలలో సైతం రాణించగలిగే విధంగా విద్యార్థులను సుశక్తులను చేసే సామర్థ్యం ఆల్ఫా విద్యా సంస్థలకే ఉందన్నారు నేటి ఇంటర్మీడియట్ ఫలితాలలో అన్ని గ్రూపులలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం అభినందించారు.ఈ అభినందన కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, శేఖర్ రెడ్డి, లింగస్వామి, యస్.యాదగిరిరాజు, శివనాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ 20 శాతం సబ్ ప్లాన్ నిధులను వెంటనే అమలు చేయాలి

### మైనార్టీ హక్కుల ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ యూసుఫ్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఏప్రిల్ 14. (లోకల్ గైడ్)ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మైనార్టీలకు విద్యా ఉపాధి రాజకీయాల్లో 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి మైనార్టీ హక్కుల వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ యూసుఫ్ అన్నారు. నల్గొండ పట్టణ కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 80 శాతం ముస్లిం మైనార్టీ కుటుంబాలు కటికదారిద్యాన్ని అనుభవిస్తున్నారు సాధారణంగా జీవన అవసరాలకు తీర్చి ఆదాయ వనరులు ఉపాధి మార్గాలు లేక బతుకు భారమై అర్ధాంతరంగా చాలిస్తున్నారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము లేకపోవడంతో 80 శాతం యువకులు తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారు ముస్లిం మైనార్టీ జీవితాల్లో వెలుగులు నింపేందుకు తక్షణం ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టాలని కోరుచున్నాము 20వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను వెంటనే ఈ ఆర్థిక సంవత్సరంలో అమలు చేయాలి ప్రస్తుతం మిగిలిన ఉన్న వక్ఫ్ బోర్డు భూములు నిరుపేద ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం పంపిణీ చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాలి ఎస్సీ ఎస్టీ మైనార్టీ చట్టం అమలు చేయాలి ప్రైవేట్ విద్యాసంస్థలు ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉచితంగా సీటు లేదా ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని అందుకు సంబంధించిన ప్రభుత్వం వెంటనే జీవోను తీసుకురావాలని అన్నారు ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మైనారిటీ యువతకు బ్యాంకు సంబంధం లేకుండా వంద శాతం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ముస్లిం మైనార్టీ హక్కుల ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ యూసుఫ్ అన్నారు ముస్లిం మైనారిటీ నిరుద్యోగ యువతకు 5000 రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించాలని కోరారు.

## ఆర్టీసీ నిర్మల్ బస్టాండ్ లో అంబేద్కర్ జయంతి..



నిర్మల్ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 14 (లోకల్ గైడ్):నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్ లో ఈ రోజు డా!! బాబా సాహెబ్ అంబెడ్కర్ 135 వ జయంతిని డిపోమేనేజర్ కే పండరి ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా!! బాబా సాహెబ్ అంబెడ్కర్ సామజిక సంస్కర్తగా ఆయన చేసిన సేవలను వివరిస్తూ అణగారిన వర్గాల హక్కుల కొరకు పొరాడిన వ్యక్తి అని ఘనంగా ఖీఱఅంఱఅస్త్రం అర్పించారు. కార్యక్రమములో అసిస్టెంట్ ఇంజనీర్ ( ఎమ్ )నవీన్ కుమార్ ,ఆఫీస్ సూపరిండెంట్ సంతోష్ కుమార్, స్టేషన్ మేనేజర్ వి.జి.రెడ్డి, టి. ఐ.త్రి నిర్మల ఉద్యోగులు పాల్గొన్నారు.

## పట్టణం - పోస్ట్ ఆఫీస్ వద్ద మెయిన్ రోడ్ - భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీ. ఆర్ అంబేద్కర్ గారి జయంతి



సత్తుపల్లి :లోకల్ గైడ్ :పట్టణం - పోస్ట్ ఆఫీస్ వద్ద మెయిన్ రోడ్ - భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీ. ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించిన.... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ .. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమలపాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు,సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదే చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,సత్తుపల్లి పట్టణ మరియు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ప్రముఖులు పాల్గొన్నారు..

## బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యం కావాలి : మంత్రి పొంగులేటి



కల్లూరు:లోకల్ గైడ్ :కల్లూరు : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కీర్తి అజరామరం.. అంబేద్కర్ స్ఫూర్తి చిరస్మరణీయం!




తల్లాడ:లోకల్ గైడ్ :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో భాగంగా తల్లాడ మండలం మల్లవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ ఉత్సవాలను గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గుర్రం యశోద ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ అణగారినవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయులు . పీడిత ప్రజల పక్షాన పోరాడిన విశ్వమానవుడు.సబ్బండ వర్గాల ప్రజలకు హక్కులు పంచిన సమ సమాజ స్వాప్నికుడు .భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన మహా మేధావి అంబేద్కర్.ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేరేలా చేసిన దార్శనికుడు అని పేర్కొన్నారు అంబేద్కర్ గారి బోధనలను, ఆశయాలను, విలువలను భావితరాలకు అందించేలా.. కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కులం పునాదుల మీద ఒక జాతిని గాని నీతిని గాని నిర్వహించలేమని స్వతంత్ర భారతావని ప్రజాస్వామ్య పునాదులపై సాంఘిక ఆర్థిక రాజకీయ స్వేచ్ఛలను ప్రసాదించిన మహనీయుడు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అత్యంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన చిరస్మరణీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనివారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సిద్ధిక్ మియా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య అంజయ్య గ్రామపంచాయతీ సిబ్బంది డి వెంకటేశ్వర్లు పి పుల్లయ్య నరసరావు అశోక్ రవి సత్యం వెంకయ్య మీడియా కోఆర్డినేటర్ దొనకొండ ఉపేందర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## గామంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి వేడుకలను



మధిర / ఆత్కూర్ /:లోకల్ గైడ్ :గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ ఖమ్మం పాటి స్వాతి జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఖమ్మం పాటి స్వాతి ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి అంబేద్కర్ గారికి ఘనంగా నివాళు లర్పించారు ఈ యొక్క కార్యక్రమంలో విశిష్ట అతిథి టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు అబ్బూరి కోదండ రామన్, ఉప సర్పంచ్ మీనుగు శంకర్ రావు,వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు యూత్ పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి.....



చింతకాని:లోకల్ గైడ్ : ఖమ్మం జిల్లా, చింతకాని మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దలు మాట్లాడుతూ... రాజ్యాంగ నిర్మాణంలో ఆయన కృషి ఎనలేనిదాని ఆయన రాజ్యాంగం రాయకుండా ఉండుంటే ఈ దేశంలో 90 శాతం మంది ప్రజల జీవితాలు చీకట్లో ఉండబడేవని, పీడిత, తాడిత వర్గాల కోసం ఆయన జీవితాన్ని కుటుంబాన్ని త్యాగం చేశారని, ఎన్నో పెద్ద పెద్ద చదువులు చదివి తన మేధస్సు మొత్తం దేశం కోసం అంకితం ఇచ్చారని కొడియాడారు... ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎన్ఎస్పి నాయకులు పగిడిపల్లి రవీంద్ర, కట్టా వెంకటేశ్వర్లు, చాట్ల రాజేష్, కొలేక పోగ వెంకట్రావు, మునేష్, కోటేశ్వరరావు, శ్రీను, పగిడిపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో డాక్టర్ బి ర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలు నిర్వహించిన తెలుగు తమ్ముల్లు.



మధిర :లోకల్ గైడ్ : ఈ రోజు వుదయం 9గం లకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో పట్టణ అద్యక్షుడు మల్లాది హనుమంతర రా వు అద్యక్షతన ముఖ్యఅథిది పాల్గొన్న ఖమ్మం పార్లమెంట్ కమిటి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం డాక్టర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.డాక్టర్ రామనాథం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత,అస్పృశ్యత, వేల సంవత్సరాల అంటరాని తనం నిర్మూలన,కోసం ఎంతో పోరాడిన మహానుభావుడు అని ,ఇప్పటికి సజీవుడని పేర్కొన్నారు. అంబేద్కరు సిద్దాంతాలను తెలుగుదేశం పార్టీ ఆచరిస్తున్నదని తెలిపారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ లొని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమము లో రూరల్ మండల అద్యక్షుడు మార్నిడి పుల్లరా వు,17వ వార్డు కౌన్సిలర్ ములకలపల్లి వినయకుమార్,10వ వార్డు కౌన్సిలర్ బొడెపుడి రేవతి,రాష్ట్ర నాయకురాలు మెడెపల్లి రాణి,పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు...మైనిడి జగన్మోహరావు, ప్రకాశరావు,మన్నెపల్లి రత్నకుమారి,వేల్పూల కొండ,గడ్డం మల్లిఖార్జున,వాసిరెడ్డి ఈశ్వరరావు,దేవాభక్తిని వెంకట్,యడవల్లి నాగభూషణం,వీరవల్లి కోటేశ్వరరావు,పాశం రామనాథం,పోతి నేనీ కోటేశ్వరరావు,నాగులువంచ శ్రీనివాసరావు.గద్దల యెసొబు,

## సోఫీనగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (లోకల్ గైడ్):సోఫీనగర్ కాలనీలో బీజేపీ బూత్ అధ్యక్షుడు కె. లక్ష్మణ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ సందర్భంగా మాట్లాడిన లక్ష్మణ్, అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని తెలిపారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు అంబేద్కర్ చూపిన దారిలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చిన్నయ్య, ముఖిమ్, నర్సింగరావు, సలీం, సాయిబాబా నారాయణ, సాయినాథ్, పొన్నం రాహుల్ గౌడ్, కరణ్, సుధాకర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా శేఖర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సంతోష్, సన్నీ, సాల్మన్ రాజ్ హాజరయ్యారు. హిందూ వాహిని నాయకులు కళ్యాణ్, నరేష్, జగన్ కూడా పాల్గొన్నారు.అనంతరం కాలనీలో అల్పాహార కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందరికీ విందు చేశారు. ఈ వేడుకలు కాలనీలో ఐక్యతను ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిశాయి.

## నిర్మల్ పోలీస్ మీ పోలీస్

### అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా జిల్లాలోని బ్లూ కోల్ట్ సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేసిన రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్



నిర్మల్ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 14 (లోకల్ గైడ్): నిర్మల్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల బ్లూ కోల్ట్ సిబ్బందికి ఈరోజు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్ గారి చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేయడం జరిగింది.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు 2 హెల్మెట్ల చొప్పున మొత్తంగా 20 పోలీస్ స్టేషన్లకు 40 హెల్మెట్లు



అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... విధులు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా తమ ప్రాణ భద్రతను కాపాడుకోవడంతో పాటు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ తో పాటు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,ఐపీఎస్,భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, జిల్లా పోలీసు అధికారులు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల బ్లూ కోల్టు సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్...మీ పోలీస్

### పోలీస్ అక్కలతో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ మాట మంతి

### జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు సాధించిన సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ను, పోలీస్ అక్కలను అభినందించిన రాష్ట్ర డీజీపీ బి.శివధర్ రెడ్డి, ఐపీఎస్




నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (లోకల్ గైడ్): రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్ ఈరోజు నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ లోని నూతన పోలీసు బ్రీఫింగ్ హాల్‌లో పోలీస్ అక్కలతో ప్రత్యేకంగా మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ప్రతిష్టాత్మకంగా రూపొందించిన “పోలీస్ అక్క“ కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డు లభించిన సందర్భంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ని,పోలీస్ అక్కలను హృదయపూర్వకంగా అభినందించారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్, పోలీస్



అక్కలతో ఆత్మీయంగా మమేకమై, వారి సేవలను కొనియాడుతూ వారికి అభినందనలు తెలిపారు.సమాజంలో విద్యార్థినిలు,మహిళల భద్రతలో పోలీస్ అక్కలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థినిల్లో సాన్నిహిత్యం పెంచుతూ, మహిళలకు ధైర్యం కల్పించే విధంగా పనిచేయాలని సూచించారు. భవిష్యత్తులో పోలీస్ అక్కలు మరింత సమర్థవంతంగా సేవలు అందించి జిల్లాకి రాష్ట్రానికి ముఖ్యంగా మన పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అక్కలు తమ సేవా అనుభవాలు, ఎదురైన సవాళ్లు, సాధించిన విజయాలను డీజీపీ గారితో పంచుకున్నారు. జిల్లా ఎస్పీ ప్రోత్సాహం, మార్గదర్శకత్వం వలననే ఈ రోజు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందగలిగామని పోలీస్ అక్కలు వివరించారు.ఈ విజయానికి కారణమైన అవకాశాన్ని కల్పించినందుకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ గారికి పోలీస్ అక్కలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.. అనంతరం జాతీయ స్థాయిలో సాధించిన ఈ గుర్తింపును పురస్కరించుకుని పోలీస్ అక్కలకు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్ గారి చేతుల మీదుగా ూఖూజుఃని రిప్లికా అవార్డు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్ తో పాటు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్, భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, జిల్లా పోలీసు అధికారులు, పోలీస్ అక్కలు పాల్గొన్నారు.

## నిర్మల్ బిజెపి పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (లోకల్ గైడ్):భారతదేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహోన్నతమైనది.డాక్టర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే రాజ్యాంగబద్ధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైంది.రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా వారికి వినమ్ర నివాళులు!

# ఆర్థిక సవాళ్ల మధ్య సంక్షేమం

ఖమ్మం అభివృద్ధి రెండూ సమాంతరంగా అమలు... రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అభివృద్ధి కాగితాలపై కాదు, క్షేత్ర స్థాయిలో కనిపించేలా చర్యలు

ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణం

పేదలకు ఇళ్లు, రైతులకు మద్దతు, మహిళలకు ఆర్థిక సాధికారత ప్రభుత్వ లక్ష్యం

విద్య పేదలకు నిజమైన ఆస్తి, సమాన విద్యావకాశాలే సమాజ పురోగతికి పునాదిలి

ఖమ్మంలో 5 యంగ్ ఇండియా పాఠశాలలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

యువత భవిష్యత్తుకు స్కిల్ డెవలప్‌మెంట్, విద్యా సంస్కరణలు కీలకం



కల్లూరు మండలం లోకల్ గైడ్: చెన్నూరు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, తల్లాడ మండలంలో జీపీ భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటిలి

కల్లూరు/తల్లాడ లోకల్ గైడ్: ఆర్థిక సవాళ్ల మధ్య సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారం మంత్రి, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో సుమారు 200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంత అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. యంగ్ ఇండియా పాఠశాలలు అలాంటి ప్రధాన అభివృద్ధి కార్యక్రమాల్లో ఒకటని, ప్రతి పాఠశాల సుమారు 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడుతున్నదని తెలిపారు. అభివృద్ధి కేవలం కాగితాలపై కాకుండా క్షేత్ర స్థాయిలో కనిపించేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో పేదలకు ఇళ్ల నిర్మాణం విస్మరించిందని, ప్రజా ప్రభుత్వం ప్రస్తుతం మొదటి దశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. త్వరలోనే రెండో దశ ప్రారంభించి, తరువాత మూడో, నాలుగో దశల్లో కూడా ప్రతి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా ఇళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు. విద్యే పేదలకు ప్రభుత్వం అందించే అత్యంత విలువైన ఆస్తి అని పేర్కొన్న మంత్రి, ప్రతి నియోజకవర్గంలో సుమారు 25 ఎకరాల్లో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మించి అన్ని వర్గాల, మతాల పిల్లలు ఒకేచోట చదువుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తాను కల్లూరుకు చెందిన వాడినని, కల్లూరు యంగ్ ఇండియా పాఠశాలను పాలేరు కంటే ముందే పూర్తి చేసేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఆరోగ్య రంగానికీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సత్తుపల్లి ప్రాంతంలో రేపు మూడు కొత్త ఆసుపత్రులను ప్రారంభించనున్నామని తెలిపారు. ఒక కోటి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని, తొలి సంవత్సరంలోనే నిరుద్యోగ యువతకు 72 వేల ఉద్యోగాలు కల్పించామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల వరకు 20 వేల 654 కోట్ల రుణమాఫీ, రైతు భరోసా ఎకరాకు 12 వేల వరకు పెంపు, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం కేవలం జీఓలు ఇచ్చిన పంచాయతీ, ఆర్ అండ్ బీ రోడ్ల పనులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేస్తోందని, రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు. యంగ్ ఇండియా పాఠశాలలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. రహదారి పనులు పూర్తి చేయడానికి రైతులు సహకరించాలని, అవసరమైన చోట భూములు ఇచ్చి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అవసరమైన చోట ప్రభుత్వం ప్రత్యామ్నాయ భూములు కూడా కల్పిస్తుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరగడం ఎంతో ఆనంద దాయకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో సుమారు 100 యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తుండగా, ఖమ్మం జిల్లాలో సుమారు 5 పాఠశాలలు నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు. ప్రతి పాఠశాల సుమారు 2500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఉత్తమ విద్యా అవకాశాలు కల్పించడం లక్ష్యమన్నారు. నిర్మాణ పనులకు సంబంధించిన చెల్లింపులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బిల్లులు సమర్పించిన వారంలోనే చెల్లింపులు పూర్తి చేసే విధంగా వ్యవస్థను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ విద్యాసంస్థలు సమాజంలో బలమైన పునాది వేస్తాయని అన్నారు. ఖమ్మం జిల్లాకు మంజూరైన 5 యంగ్ ఇండియా పాఠశాలలను వీలైనంత త్వరగా పూర్తి చేసే దిశగా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా యంగ్ ఇండియా పాఠశాలకు శంకుస్థాపన జరగడం చాలా ఆనంద దాయకమని తెలిపారు. ఇంత ఉన్నత ప్రమాణాలతో ప్రభుత్వమే ఇలాంటి పాఠశాలలను నిర్మిస్తుందని ఎవరూ ఊహించలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి వర్గం కలిసి ఒకేచోట 2500 మంది విద్యార్థులు చదువుకునేలా ఈ పాఠశాలలను రూపకల్పన చేశారని తెలిపారు. విద్య పేద ప్రజల జీవితాలను పూర్తిగా మార్చగలదనే బలమైన నమ్మకం ముఖ్యమంత్రికి ఉందని, అదే దృష్టితో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని అన్నారు. పాత సిలబస్ కారణంగా యువతకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్న నేపథ్యంలో ఏటీసీ కేంద్రాల ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ప్రారంభించారని తెలిపారు. విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తూ, ప్రభుత్వ విద్యాభివృద్ధికి పలు సంస్కరణాత్మక చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ యంగ్ ఇండియా పాఠశాల విద్యా అభివృద్ధికి కేంద్ర బిందువుగా మారుతుందని అన్నారు. మంత్రి ప్రత్యేకంగా పర్యవేక్షణ చేసి ఈ పాఠశాలను రికార్డు సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం తల్లాడ మండలం బాలపేటలో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, తల్లాడ గ్రామంలో 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుందర, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పవతి, వాణిశ్రీ, తహసీల్దార్లు బ్రహ్మేశ్వర్ రావు, కరుణాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్: ' ఖమ్మం:ప్రమాద రహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలి..మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపిన ఉప ముఖ్యమంత్రి ప్రమాద రహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు పిలుపునిచ్చారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డియఫ్ వో సిర్ధార్ విక్రమ్ సింగ్, నగర మేయర్ పునకొల్లు నీరజ ఖమ్మం నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు వాహనదారులలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడం లక్ష్యంతో నిర్వహిస్తున్న అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత మానవహారంగా ఏర్పడి రహదారి నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పోలీసులు ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ వర్గాల ప్రజలు సంయుక్తంగా వేగ నియంత్రణ వంటి నిబంధనలను పాటిస్తూ, సురక్షిత ప్రయాణం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ప్రాణరక్షణకు కీలకమని, మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం ప్రాణాంతకమని అధికారులు అవగాహన కల్పించారు.



## తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్.



లోకల్ గైడ్" ఖమ్మం:రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు. ఈ రోజు ఏప్రియల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎండి ఫసుద్దీన్ అధ్యక్షతన జిల్లా కమిటీ సభ్యులు అందరూ విధిగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగింది. ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగుజాడలలో నడుస్తూ వారి గొప్పతనాన్ని వారు సాధించిన భారత రాజ్యాంగ నిర్మాత గా పేరొంది ప్రతి ఒక్కరు గుండెలో వారు నిలిచి పోయే ఎన్నో బహోత్తరా కార్యక్రమాలు, చట్టాలు, శాసనాలు, అంటరాని తనం రూపు మాపాలనే సంకల్పం, మహిళలకు గౌరవం, అన్ని కులాలకు ఒక ప్రత్యేక వ్యక్తిగా గుర్తింపు తెచ్చిన మేధావిగా ఆయనను అభివర్ణిస్తూ ఈ రోజు ఈ గొప్ప కార్యక్రమానికి హాజరు అయ్యే అదృష్టం చెప్పరానిధి అని వారిని కొనియాడటం జరిగింది.

## షాద్ నగర్ లో ఘనంగా జరగనున్న వివాహ మహోత్సవం

-మానపాటి-బృంగి కుటుంబాల శుభకార్యానికి బంధు మిత్రులకు ఆహ్వానం

షాద్ నగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): షాద్ నగర్ పట్టణంలో మరో శుభవార్త. మానపాటి కుటుంబానికి చెందిన మనుమరాలు చివలవసౌవ శ్రియ వివాహం ఘనంగా జరగనుంది. ఈ వివాహ మహోత్సవం వైశాఖ శుద్ధ త్రయోదశి, 2026 ఏప్రిల్ 29 బుధవారం ఉదయం 10 గంటల 15 నిమిషాలకు, మిథున నక్షత్రయుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశంలో శాస్త్రోక్తంగా నిర్వహించబడుతుంది. వధువు శ్రియ ఏమ్ ఫార్మసీ విద్యను పూర్తి చేసి ఉన్నారు. ఆమె మానపాటి ప్రశాంత్ కుమార్– గీత దంపతుల ఏకైక కుమార్తె. వరుడు ఏమ్ ఎస్సీ కంప్యూటర్ సైన్స్ (లండన్) లో పూర్తి చేసిన ప్రతిభావంతుడు. ఆయన హైదరాబాద్ నివాసులు బృంగి లక్ష్మి–కృష్ణ దంపతుల ఏకైక కుమారుడు. పవిత్ర వేద మంత్రాల నడుమ, సుందరంగా అలంకరించిన పుష్పవేదికపై, వధూవరులు ఏడడుగులు నడిచి మూడుముళ్ల బంధంతో ఒకటవుతున్నారు. ఈ శుభ సందర్భంగా బంధుమిత్రులు, ఆత్మీయులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించాలని, అనంతరం భోజన తాంబూలాలను స్వీకరించి కుటుంబ సభ్యులను ఆనందింపజేయాలని మానపాటి కుటుంబ సభ్యులు ఆహ్వానిస్తున్నారు. ఈ వివాహ వేడుక షాద్ నగర్ సమీపంలోని ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్, హాజిపల్లి రోడ్, రంగారెడ్డి జిల్లా వద్ద ఘనంగా నిర్వహించ బడుతుంది. ఈ కార్యక్రమానికి మానపాటి విమల, మానపాటి విజయరత్నం (రిటైర్డ్ టీచర్)ల ఆతిథ్యం వహిస్తున్నారు. అలాగే బృంగి హరిత–శ్రీనివాసులు (న్యాయమూర్తి) ప్రశాంత్ కుమార్ సోదరులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఈ వివాహ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వివాహ మహోత్సవానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించవలసిందిగా మనవి.

## గమ్యస్థానానికి సురక్షితంగా చేరుదాం సైబరాబాద్ పోలీసుల "అరైవ్ అలైవ్" అవగాహన

-సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గచ్చిబౌలిలో సైబరాబాద్ పోలీసులు నిర్వహించిన "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమంలో సీపీ డాక్టర్ ఎం.రమేష్ పాల్గొని రోడ్డు భద్రతపై ప్రజలకు సూచనలు ఇచ్చారు. ప్రతి పౌరుడు సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే పోలీసుల ముఖ్య లక్ష్యమని, రోడ్డు ప్రమాదాలు నివారణకు అందరూ కలిసి పనిచేయాలని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, స్ట్రాప్ బిగించాలని, వెనుక కూర్చునేవారు, నాలుగు సంవత్సరాల పైబడిన పిల్లలు కూడా హెల్మెట్ ధరించాలని సూచించారు. కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రమాద తీవ్రత తగ్గుతుందని తెలిపారు. 'డిఫెన్సివ్ డ్రైవింగ్' ప్రాముఖ్యత ను వివరిస్తూ, రాత్రివేళలలో జాగ్రత్తలు పాటించడం, వేగ నియంత్రణ, పాదచారుల పట్ల అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం ప్రమాదకరమని హెచ్చరించారు. సుదీర్ఘ ప్రయాణాలలో విరామం తీసుకోవడం, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించడం, అనవసర హారన్ వినియోగం తగ్గించడం వంటి సూచనలు చేశారు. ఏప్రిల్ 13 నుండి 18 వరకు ఈ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 డీసీపీ రంజన్ రతన్ కుమార్, అదనపు డీసీపీ హనుమంతరావు, ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్లు సురేష్, హనిమిరెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనే కాంగ్రెస్ లక్ష్యం డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు



,పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహింఎష్ట్రుఖుతీబ. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర ఎంజేఎంఎస్ఎస్ అధ్యక్షులు పర్స శ్యామ్ రావు, హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పర్స శ్యామ్ రావు మాట్లాడుతూ..భారతదేశ గమనాన్ని మార్చిన మహామేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం వల్లే నేడు దేశంలో అణగారిన వర్గాలకు సమాన హక్కులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. సమాజంలో అసమానతలు పూర్తిగా తొలగిపోయి, బాబా సాహెబ్ కలలు గన్న సమసమాజం ఏర్పడాలంటే ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను అనుసరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.........

అంబేద్కర్ సేవలు మరువలేనివి.........



మధిర :లోకల్ గైడ్ :మధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను మధిర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అంటరానితనాన్ని రూపుమాపుతూ భారతదేశానికి దిక్సూచి అయినటువంటి రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు బలహీన వర్గాలకు విద్య పరంగా రాజకీయాల పరంగా అవకాశాలను కల్పించేనటువంటి వ్యక్తి అంబేద్కర్ అని, అందరూ కూడా అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పార్శపు ఏనూక మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేకల రాజా మాదిగ, ఎం ఎస్ పి, మండల అధ్యక్షులు మేష పోగు ఇర్మియ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, రాయవరపు దేవదాస్ మాదిగ, పల్లెపోగు స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి దోర్నాల ఆంజనేయులు మాదిగ వెంకన్న మాదిగ సీనియర్ నాయకులు విద్యార్థి సంఘ నాయకులు వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ ఎస్.కె రంజాన్, ఎస్.కె జమీర్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు బిజెపి ఘన నివాళి అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

బిజెపి రాష్ట్ర నేత నాగురావు నామాజీ



నారాయణపేట ఏప్రిల్ 14: లోకల్ గైడ్, : రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి బిజెపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ మాట్లాడుతూజ్ఞానమే ఆయుధంగా, పోరాటమే మార్గంగా అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా వెలిగిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఆయన కలలుగన్న సామాజిక సమరసత, సమానత్వం వైపు మా అడుగులు వేస్తున్నామని,'విద్య అభ్యసించు సమీకరించు పోరాడు' అన్న బాబాసాహెబ్ పిలుపును స్ఫూర్తిగా తీసుకుని, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. రాజ్యాంగం అందించిన చైతన్యంతో, అణచివేతపై ధిక్కార స్వరమై ప్రగతి పథంలో ముందుకు సాగుతామన్నారు. ఆయన ఆశయాలను అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, అదనపు సహాయ న్యాయవాది నందు నామాజీ, మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి, కాన్సిలర్లు, పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్, జిల్లా ,పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నారాయణపేట ఏప్రిల్ 14:: లోకల్ గైడ్, :భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్135వ జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్‌లో, అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహనికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి సభ్యులు చిట్టెం. అభిజయ్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిట్టెం. అభిజయ్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. అంబేద్కర్ గారి ఆలోచనలు నేటికీ ఎంతో స్ఫూర్తిదయాకమని, అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలు నేటి సమాజంలో స్థిరపడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి మాత్రమే చెందిన నాయకుడు కాదని, యావత్ భారతదేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని మనకు అందించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన వేసిన పునాది అపారమని తెలిపారు. అట్టడుగు వర్గాలకు రాజకీయ అధికారం దక్కాలన్న అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నో దళిత, వెనుకబడిన వర్గాల నాయకులను దేశ అత్యున్నత పదవుల్లో నిలబెట్టిందని తెలిపారు. ప్రస్తుతం రాజ్యాంగ విలువలు సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో, అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగాన్ని కాపాడుతూ దేశ సమగ్రతను రక్షించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ భుజానికెత్తుకుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, అంబెడ్కర్ జాతర జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ యు.మహేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల. మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు మనోహర్ గౌడ్, సరాఫ్ నాగరాజు, సతీష్ గౌడ్ బండి. శివరాం రెడ్డి, పళ్ళ అనిల్, ఆర్టివో బోర్డు జిల్లా డైరెక్టర్ పోషల్ రాజేష్, మార్కెట్ డైరెక్టర్ బోయ. శరణప్ప, మున్సిపల్ కౌన్సిలర్లు రాజేష్ ఘూట్, గొల్లరవి, కుర్వ మనోజ్, వెంకటేష్ గౌడ్, మసి పవన్, సిద్ధన్ లక్ష్మణ్, అఖిల్ రెడ్డి, మాజీద్ పాషా, అలెనూర్ వినోద్, బోయ రమేష్, మహిళా నాయకులు ఈశ్వరమ్మ, వెంకటేష్, న్యాయవాదులు రాజేశ్వర్ గౌడ్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఘనంగాఅంబేద్కర్ జయంతి



నారాయణపేట ఏప్రిల్ 14:: లోకల్ గైడ్, :రాజ్యంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల మేరకు ఉపాధ్యాయ సమస్యలను సాధిద్దామని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం పిఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగంలో ఇచ్చిన స్వేచ్ఛ సమానత్వం, ఆసరాగా చేసుకుని రాజ్యాంగానికి లోబడి రాబోయే కాలంలో పెద్ద మొత్తంలో ఉద్యమం ద్వారా సిపిఎస్ రద్దు, పిఆర్సి మిగిలిన ఉపాధ్యాయ సమస్యలను సాధిద్దామని సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం రఘువీర్, ఎం జనార్ధన్, దామరగిద్ద మండల ప్రధాన కార్యదర్శి రమేష్, ఉట్కూరు మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు భాను ప్రకాష్, శంబు బులింగం, ప్రకాష్, సత్యనారాయణ, నరేష్, శ్రీనివాస్, అబ్దుల్ గఫార్, అనిల్ కుమార్, విశ్వనాథ్, నర్సింగ్ రావు, ఫజల్, సీతారాములు, గోపాల కృష్ణ, భాగ్యరాజు, అరవింద్, బాలాజీ, శంకర్, తిప్పన, అశోక్, సాయిలు, వెంకటప్ప, శివ రాములు, విజయ్ కుమార్, బి. శ్రీనివాస్, మహేష్, లతీఫ్, ప్రసాద్, సత్య నారాయణ, తిమ్మారెడ్డి, సుదర్శన్, రాములు, మాణిక్యప్ప, నగేష్, కురుమూర్తి, శ్రీకాంత్, రవి కుమార్, సలాం, యూనుస్, శశిధర్ తాఖితో పాటు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వ ర్యంలో అంబేద్కర్ 135 జయంతి వేడుకలు





నారాయణపేట ఏప్రిల్ 14:: లోకల్ గైడ్, :నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో మంగళ వారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సందర్భంగా అంబేద్కర్ కళాభవన్ లో ఆయన చిత్రపటానికి,చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి లిఅంబేద్కర్ సంక్షేమ సంఘశీ నాయకులు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశయా సాధన కోసం, దళిత బహుజన వర్గాల అభివృద్ధి కోసం అంటరానితనం పై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి అని అయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పీ వినీత్ అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమం లో అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు టీ. ఆశప్ప, ఎస్.విజయ్ కుమార్, ఎల్లేరి సత్యనారాయణ, కృష్ణ, బుల్లెట్ రాజు, సూర్య కాంత్, అనిల్, భీమ్ రాజు, డీలర్ లక్ష్మణ్, రమేష్, ఈశ్వరమ్మ, హన్మంతు,వివిధ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎక్లాస్ పూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి



నారాయణపేట ఏప్రిల్ 14 లోకల్ గైడ్, ::నారాయణపేట మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సర్పంచ్ చంద్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.ఈసందర్భంగా ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు ఓఆర్ ఏస్ ప్యాకెట్లు అందించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ లు , పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కూలీలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. వేసవి కాలం ఎండలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి ఉదయం తొందరగా పనికి వచ్చి తొందరగా వెళ్ళాలి అని తెలిపారు.

## నేటి యువత అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

### ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఏప్రిల్ 14 లోకల్ గైడ్, ::నేటి యువత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు.మంగళవారం ఉదయం నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఒక ప్రతిభావంతమైన న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా గొప్ప సంఘ సంస్కర్తగా కూడా సేవలందించారని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో ఉన్న అంటరానితనం, కుల వివక్షను నిర్మూలించేందుకు జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు.అలాగే, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ శిల్పిగా అంబేద్కర్ సేవలు అమూల్యమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి అపారమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను సమాజంలో స్థాపించడంలో ఆయన పాత్ర అత్యంత గొప్పదని తెలిపారు.నేటి యువత అంబేద్కర్ ఆశయాలను లోతుగా అర్థం చేసుకుని, వాటిని ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యత వంటి అంశాలను జీవితంలో అనుసరించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలంటే అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివశంకర్, ఆర్ముడు మరియు రిజర్వు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యువ భారతాన్ని నిర్మించాలి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 14 : మెరుగైన విద్య ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగ రహిత యువ భారతాన్ని నిర్మించడమే అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళి అని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు, సింగరేణి మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన జన సమాఖ్య (డీ వై యఫ్ ఐ ) సింగరేణి మండలం కమిటీ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా పరిశ్రమలను ప్రైవేటు పరం చేసి 45% గరిష్టానికి నిరుద్యోగిత రేటు పెంచి కులం మతం జాతి పేరిట వైశాల్యాలు రగిల్చి చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వ రంగంలోనే విద్య ఉపాధి అవకాశాలను సృష్టించాలని చెప్పిన భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసే అధికారంలోకి వచ్చిన బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలు కాలరాచి, భారత రాజ్యాంగాన్ని మార్చాలని,మనువాద పాలన తేవాలని ప్రయత్నిస్తున్నాయి.ఈ ప్రయత్నాలను యువతి యువకులు ఐక్యంగా నిలిచి అడ్డుకోవడం ద్వారా భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే అంబేద్కర్ ఆశయాలను సాధించటం అని ఆదేర్ల వినయ్ కుమార్ పిలుపునిచ్చారు . ఈ జయంతి కార్యక్రమం లో డివైఎఫ్ఐ కార్యకర్తలు గాదె నరేష్, కాకాటి పృద్వి , ఉప్పెల్లి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు

### సహా పంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ :-



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా డిసిసి అధ్యక్షులు , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారి అధ్యక్షతన నిర్మల్ పట్టణంలోని గొల్లపేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి సందర్భంగా మహనీయుడి విగ్రహానికి ఘన నివాళి అర్పించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు. అనంతరం . కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి 'సహా పంక్తి భోజనం' చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ గారి బాటలో నేటి తరం ఉన్నత చదువులు చదువుకొని , భారత రాజ్యాంగ రక్షణ లో భాగస్వాములు అవ్వాలన్నారు . దేశంలో రాజ్యాంగ రక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని , బిజెపి రాజ్యాంగాన్ని అనాగర్చే ప్రయత్నాలు ఎన్ని చేసిన అది సాధ్యం అవ్వదు, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ గారి ఆదేశాల మేరకు సహా పంక్తి భోజన కార్యక్రమం ఏర్పాటు చేశాం,అన్నారు. ఈ కార్యక్రమంలో ర్మల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రావ్ గారు , ఇంద్రకరణ్ రెడ్డి గారు , నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ , లైబ్రరీ చైర్మెన్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు , ఫ్రంటల్ ఆర్గనైజేషన్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్:

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (లోకల్ గైడ్): భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పంచశీల జెండాను ఆవిష్కరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు వివక్షకు గురవుతున్న కాలంలో, సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, ఉన్నత విద్యను అభ్యసించి, దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని ప్రశంసించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కలెక్టర్ అధికారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, శ్రీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి దయానంద్, సీపీఓ జీవరత్నం, డి ఈ ఓ భోజన్న, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేటలో...ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు.

### కాకర్ల ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ప్రారంభం చిన మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత




నారాయణపేట ఏప్రిల్ 14 లోకల్ గైడ్, ::నారాయణపేట జిల్లా కేంద్రంలో శ్రీఅయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు.సందర్భం గా మంగళవారం అఖిల బారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి,కాకర్ల సురేష్ వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్యఆధ్వర్యంలో పాత బస్టాండ్ సమీపంలో ఏర్పా టు చేసిన చలి వెంద్రాన్ని మున్సిపల్ చేర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్ ప్రారంబించారు. ఈసంద ర్బంగా ఆమె మాట్లాడుతు గత 18సంవ త్సరాలనుండి చలివెంద్రాన్ని ఏర్పాటు చేసి వేసవి కాలంలో ప్రజల దాహర్తిని తీర్చడంతో కాకర్ల భీమయ్య సేవలు అభినంద నీయం అని సమాజంలో మనిషిగా జన్మించినందుకు సాటి మానవులకు తనవంతుగా సేవా చేసినప్పుడే పేరు ప్రఖ్యతులతో పాటు గుర్తింపు లభిస్తుందని అన్నారు.వేసవి కాలంలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు కాకర్ల బీమయ్యాలా స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు నాగురావ్ నామజీ మున్సిపల్ వైస్ చే ర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి కౌన్స లర్ కాకర్ల నారాయ ణమ్మ,గందే చంద్రకాంత్ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు ఉట్కూరు మాజీ సర్పంచ్ బాస్కర్ మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ మోసట్ జ్యోతి రాజు బిర్ యస్ పట్టణ అధ్యక్షులు విజయసాగర్ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చౌరస్తాలో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ




నారాయణపేట ఏప్రిల్ 14: లోకల్ గైడ్, :అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా లో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అరయవ్, అలైన్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ డాక్టర్ వినీత్ సమక్షంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్,ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగ దారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయబడిందన్నారు.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని కలెక్టర్, ఎస్పీ లు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించ డమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు.ఈ కారడ

## అంబేద్కర్ జయంతి సందర్భంగా పేషెంట్లకు పండ్ల పంపిణీ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చేరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురంలో ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ సి.అంజి రెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పేషెంట్లను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం బీజేపీ సీనియర్ నాయకులు జి. మల్లేష్, కృష్ణమూర్తి చారి, నందా రెడ్డి, కనకరాజు, రాఘవేందర్ రెడ్డి, పద్మావతి, రాజేశ్వరి,

## నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో నిర్వహించిన 'అరేవ్ లైవ్'కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి....



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (లోకల్ గైడ్)నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శివధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిళలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని పేర్కొంటూ, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్‌ను పూర్తిగా నిరోధించాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు గ్రామ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జీవితం అమూల్యమని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకోవడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, ఎంవిఐ మహేందర్, సర్పంచ్ వనజ, ఇతర అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు...



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (లోకల్ గైడ్):భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు.మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా కలెక్టర్ అధికారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి దయానంద్, సీపీఓ జీవరత్నం, డి.ఈ.ఓ భోజన్న, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ప్రజాస్వామ్య విలువలపై నిబద్ధతకు పిలుపు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 14: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ సాధన రష్మీ పెరుమాళ్, ఏసీఎల్బీ అబ్దుల్ రహమాన్, డీఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీఓ సదానందం తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సభ వేదికపై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా 'అరైవ్-అలైవ్' ద్వారా రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, అంబేద్కర్ ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదిగి కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు, ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన మహనీయుడని కొనియాడారు.రిజర్వేషన్ విధానం ద్వారా సమాన అవకాశాలు కల్పించాలన్న దూరదృష్టి అంబేద్కర్‌దని, సమాజంలో సమాన విద్యా, ఆరోగ్య అవకాశాలు అందరికీ లభించినప్పుడే నిజమైన సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు. ఆర్థిక రంగంలో కూడా విశేష కృషి చేసి రిజర్వ్ బ్యాంక్ స్థాపనలో కీలక ఆలోచనలు అందించిన మేధావి అని చెప్పారు.సీపీ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించి సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏసీఎల్బీ అబ్దుల్ రహమాన్ అంబేద్కర్ జీవితం నుంచి ఓర్పు, పట్టుదల వంటి విలువలను అలవరచుకోవాలని సూచించారు.అనంతరం ఎస్సీ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థిని కళాంజలి ప్రార్థిని (లిటిల్ మిస్ ఇండియా రన్నర్-అప్)ను సత్కరించారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహకాలు అందజేసి, వ్యాసరచన పోటీలు మరియు క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సంఘ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.లేశ్వరి తదితర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు...



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (లోకల్ గైడ్):భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు.మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం జయంతి వేడుకల్లో భాగంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా కలెక్టర్ అధికారులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎస్సీ సంక్షేమ శాఖాధికారి దయానంద్, సీపీఓ జీవరత్నం, డి.ఈ.ఓ భోజన్న, వివిధ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ప్రజాస్వామ్య విలువలపై నిబద్ధతకు పిలుపు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 14: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ సాధన రష్మీ పెరుమాళ్, ఏసీఎల్బీ అబ్దుల్ రహమాన్, డీఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీఓ సదానందం తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సభ వేదికపై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా 'అరైవ్-అలైవ్' ద్వారా రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, అంబేద్కర్ ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదిగి కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు, ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన మహనీయుడని కొనియాడారు.రిజర్వేషన్ విధానం ద్వారా సమాన అవకాశాలు కల్పించాలన్న దూరదృష్టి అంబేద్కర్‌దని, సమాజంలో సమాన విద్యా, ఆరోగ్య అవకాశాలు అందరికీ లభించినప్పుడే నిజమైన సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు. ఆర్థిక రంగంలో కూడా విశేష కృషి చేసి రిజర్వ్ బ్యాంక్ స్థాపనలో కీలక ఆలోచనలు అందించిన మేధావి అని చెప్పారు.సీపీ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించి సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏసీఎల్బీ అబ్దుల్ రహమాన్ అంబేద్కర్ జీవితం నుంచి ఓర్పు, పట్టుదల వంటి విలువలను అలవరచుకోవాలని సూచించారు.అనంతరం ఎస్సీ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థిని కళాంజలి ప్రార్థిని (లిటిల్ మిస్ ఇండియా రన్నర్-అప్)ను సత్కరించారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సాహకాలు అందజేసి, వ్యాసరచన పోటీలు మరియు క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సంఘ నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుక లో పాల్గొని నివాళులు అర్పించిన హరీష్ రావు

పలు చోట్ల అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణలు

యువత మత్తుకు అలవాటు కాకుండా అంబేద్కర్ మార్గంలో నడువాలని సూచన

దళిత బంధు వంటి పథకాలను సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 14: సిద్దిపేటలో ఈ రోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పలు ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని అంబేద్కర్ గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.సిద్దిపేట పాత బస్టాండ్ సర్కిల్, రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా, రాఘవాపూర్ మరియు నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాల వద్ద నివాళులు అర్పించారు. అదేవిధంగా, సిద్దిపేట అర్బన్ మండలం తడ్కపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దళిత ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు, పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో కూడా హరీష్ రావు పాల్గొన్నారు.అనంతరం మాట్లాడిన ఆయన, అంబేద్కర్ గారు కేవలం ఒక వర్గానికే చెందిన నాయకుడు కాదని, సమస్త భారతదేశ ప్రజలకు మార్గదర్శకుడని అన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారేనని కొనియాడారు. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.అలాగే, రాష్ట్రంలో దళితుల సంక్షేమంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై విమర్శలు వ్యక్తం చేస్తూ, దళిత బంధు వంటి పథకాలను సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలు పరిష్కరించాలని కోరారు.యువత మత్తు పదార్థాలు, ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగుల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, అంబేద్కర్ చూపించిన మార్గంలో ముందుకు సాగాలని హరీష్ రావు సూచించారు.

# విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక సమానత్వం సాధ్యం ... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



లోకల్ గైడ్, ఖమ్మం:యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలిరాజ్యాంగం దేశ ప్రజల హక్కులు, బాధ్యతలకు బలమైన పునాది సమానత్వం, స్వేచ్ఛ, అంబేద్కర్ చూపిన మార్గంజిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కలెక్టర్ ఖమ్మం, భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా డా. బీఆర్ అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లో ఆయన విగ్రహానికి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, అంబేద్కర్ చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్య ద్వారా మాత్రమే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఆర్థిక అసమానతలను తొలగించాలంటే విద్య ద్వారానే సాధ్యమని మనందరం మన పిల్లలతో పాటు చదువుకోలేని వారికి చదువు విలువ తెలిపి చదివుకునేలా చేయాలని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మహిళా రిజర్వేషన్లు, వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అన్నారు. ప్రపంచ స్థాయిలోనే అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆర్టికల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి ఆర్టికల్ దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం సమానత్వాన్ని పరిరక్షించేందుకు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ఒక ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల విలువలను రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. యువత విద్యను సాధనంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. సామాజిక న్యాయం సాధించడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని తెలిపారు. రాజ్యాంగం ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 135 వ అంబేద్కర్ జయంతి మహోత్సవం.



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి)131డివిజన్ బాల్ రెడ్డి నగర్ లో 135 వ అంబేద్కర్ జయంతి మహోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కె.పి వివేక్ గౌడ్ అన్నతో కలిసి మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినమ్ర నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద గౌడ్ మాట్లాడుతూ సమానత్వం, న్యాయం, రాజ్యాంగ విలువలను మనందరికీ అందించిన మహనీయునికి ఘన నివాళి అర్పించడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జాలిగం రాకేష్ ఉద్యమకారులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం -డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్, హైదర్ నగర్ పరిధిలోని ముజఫర్ అహమ్మద్ నగర్, ఓంకార్ నగర్, నడిగడ్డ తండా తదితర బస్తీలలో ఎంసీపీఐ(యు) ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ(యు) ప్రజా సంఘాల నాయకులు పల్లె మురళి, ఇస్లావత్ దశరథ్ నాయక్, అంగడి పుష్ప మాట్లాడుతూ .దేశంలో పాలక వర్గాలు రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ పీడిత ప్రజల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పీడిత, బలహీన వర్గాలు తమ హక్కుల సాధన కోసం రాజ్యాధికారానికి ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితులలో కొందరు మానవవాదులు భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజా హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారని వారు విమర్శించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు-కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం-దేశ ప్రజలందరికీ ఉచితంగా అందే వరకు అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) ప్రజా సంఘాల నాయకులు కుంభం సుకన్య, తాండ్ర కళావతి, టి.అనిల్ కుమార్, యార్లగడ్డ రాంబాబు, శివాని, విమల, లలిత, శ్రీలత, ఇక్రాన్ షేక్, కృష్ణ, ఇసాక్, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగానికి దిక్సూచి అంబేడ్కర్ కలెక్టర్ ప్రతీక్ జైన్



నారాయణపేట ఏప్రిల్ 14:(లోకల్ గైడ్:భారత రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు దిక్సూచిగా నిలిచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ డాక్టర్ వినీత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్పీ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో వాడవాడలా అంబేద్కర్ విగ్రహాలను నెలకొల్పి ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు ఇదివరకే వివరించడం జరిగిందన్నారు. చదువు ఒక్కటే మార్గమని ఎంచుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కష్టపడి చదివి విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి భారత రాజ్యాంగాన్ని రచించడానికి తన మేధాశక్తిని ఉపయోగించాడని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు భారత రాజ్యాంగంలో అన్ని అంశాలను పొందుపరిచి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అభివృద్ధి కొరకు ఎంతగానో కృషి చేశారని కలెక్టర్ అన్నారు. ఆనాడే విదేశాలలో విద్యానభ్యసించిన ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా ఉన్నత విద్య కొరకు విదేశాలకు వెళ్లేంత స్థాయికి ఎదగాలని అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూప్రపంచానికే ఆదర్శమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నేడు మన దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయడం వల్ల అన్ని రంగాల అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతున్నదని తెలిపారు. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప సందేశం, మార్గదర్శకం అని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు, అన్యాయాలను ఎదుర్కొంటూ ఆయన చూపిన దారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.కులమతాలకు అతీతంగా ఐక్యంగా నిలబడి, అన్యాయాలపై సంఘటితంగా పోరాడితేనే సమాజంలో సుస్థిర మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. అంబేద్కర్ గారు ఎదుర్కొన్న కష్టాలు, అవమానాలు ఉన్నప్పటికీ ఆయన వెనుకడుగు వేయకుండా విద్యను ఆయుధంగా మార్చుకుని ఉన్నత స్థానానికి చేరుకున్నారని గుర్తు చేశారు.చదువు ఒక్కటే మనిషి జీవితాన్ని పూర్తిగా మార్చగల శక్తివంతమైన సాధనం అని ఎస్పీ గారు స్పష్టం చేశారు. విద్య ద్వారా అవగాహన పెంపొందించి, హక్కులపై చైతన్యం పొందుతూ, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని యువతను పిలుపునిచ్చారు.ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగి తమ లక్ష్యాలను సాధించాలని, సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేత సత్య యాదవ్, సదా శివ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్,ఎస్ . డి.సి.రాజేందర్ గౌడ్, ఆర్ అండ్ బి ఈ.ఈ.వెంకట్రాములు,షెడ్యూల్ కులాల అధికారి అబ్దుల్ ఖలీల్,మున్సిపల్ కమిషనర్, నరసయ్య, సి పి.ఓ.కాగా వాహన్, డి .పి. ఆర్.ఓ.రషీద్,ఆర్టీవో మేఘా గాంధీ, కౌన్సిలర్ మహేష్, సంఘం నాయకులు, శరణప్ప, ఆశప్ప, కృష్ణ, సూర్యకాంత్,ఈశ్వరమ్మ, మాధవ సోఫీ, రమేష్,విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ . సి.బాలుర హాస్టల్ పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ



నారాయణపేట ఏప్రిల్ 14లోకల్ గైడ్ ::నారాయణపేట జిల్లా, ఉట్కూరు మండల కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సంయుక్తంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు వసతి గృహంలోని బాత్రూమ్‌లు, నివాస గదులు, వంటశాల తదితర సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థులు బాత్రూమ్‌లను ప్రతిరోజూ సక్రమంగా ఉపయోగిస్తున్నారా లేదా బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో సమావేశమై వారి దినచర్య గురించి తెలుసుకుని, చదువుపై దృష్టి సారించాలని, సమయపాలన పాటించాలని సూచించారు. చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, శారీరక మరియు మానసిక ఆరోగ్యం కోసం క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు.తదుపరి విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వంటల నాణ్యత, ఆహారపు మెనూ గురించి వివరాలు తెలుసుకున్నారు. ఆహారం పోషకాహారంతో కూడి ఉండేలా చూడాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన సినిమా వీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూవిద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, సమయపాలన ప్రతి విద్యార్థి జీవితంలో కీలకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూవిద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలంటే విద్యతో పాటు నైతిక విలువలు కూడా అవసరమని తెలిపారు. క్రమశిక్షణతో జీవనం గడిపితే జీవితంలో విజయాలు సాధించవచ్చని చెప్పారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు ఎస్. ఎ. రైటింగ్, లో పాల్గొన్న పిల్లలకు ప్రైజ్ లు డిస్ట్రిబ్యూషన్ చేసినారు.ఈ కార్యక్రమంలో ఉట్కూరు సర్పంచ్ రేణుక, ఈ.డి.ఎస్.సి.కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్, తహసీల్దార్ రవి చాంప్, పరమేశ్, వెంకటేశ్ వార్డెన్, సి.ఐ.ఎస్.ఐ.సంబంధిత శాఖల అధికారులు, వసతి గృహ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి.

- జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ శంకర్ నాయక్.

- ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు.



లోకల్ గైడ్/తాండూర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వికారాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శంకర్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం పీఆర్టీయూ పెద్దేముల్ మండల శాఖ మరియు తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను తాండూరు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ... అంబేద్కర్ గొప్ప సంఘసంస్కర్త, పేదరికం, అంటరానితన నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శంకర్ నాయక్, టి జియుఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు గోబ్ర్యా నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. రవికుమార్,మండల టీజీయుఎస్ అధ్యక్షులు ఎం .శంకర్, పిఆర్టియుటి టిఎస్ పెద్దేముల్ మండల అధ్యక్షులు నవీన్ కుమార్,కార్యదర్శి బి. వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పి.రవికాంత్ రెడ్డి,మండల కార్యదర్శి గోపి కృష్ణ, సంఘ సభ్యులు చీ.సమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మహనీయునికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన పాతర్లపాడు సర్పంచ్ ఓబినబోయిన లక్ష్మి

ఆయన ఆశయాలను

సాధించటమే వారికి మనమిచ్చే ఘన నివాళి.

కార్యక్రమంలో పాల్గొన్న

గ్రామ యువత, అఖిల పక్ష నాయకులు.



పాతర్లపాడు :లోకల్ గైడ్ :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హై స్కూల్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాతర్లపాడు సర్పంచ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కుమిలిపోయిన జీవనాలకు నూతనోత్సాహాన్ని కల్పించి, ప్రపంచం అబ్బురపడిన రాజ్యాంగాన్ని అందించిన నవభారత నిర్మాతడా.బి.ఆర్.అంబేద్కర్ గారు. సమాజంలో అసమానతలు తొలగించి సమ సమాజ నిర్మాణం జరగాలని కోరుకున్న వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని,వారి ఆశయాలను నెరవేరుస్తూ యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, వార్డు సభ్యులు,యస్.సి కాలనీ యువత, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కాంగ్రెస్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు-రాజ్ కుమార్

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం .

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి..

అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి :

---- రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కే శివసేనారెడ్డి.

క్రమశిక్షణ, ఉన్నత చదువులతో జీవితంలో ఏదైనా సాధించగలం :

---- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.





వనపర్తి లోకల్ గైడ్ :ఏప్రిల్ 14:(అంబటి స్వామి ప్రతినిది) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు డా. జి. చిన్నా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కే. శివసేన రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం విద్యా ద్వారానే అంటరానితనం అస్పృశ్యతను దూరం చేయవచ్చని నమ్మారన్నారు. ఆయన ఆ రోజుల్లోనే ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని లైబ్రరీలో అన్ని పుస్తకాలు చదివిన ఘనతను సాధించారన్నారు. దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత ఆయన న్యాయశాఖ మంత్రిగా పనిచేసినట్లు తెలిపారు. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం దేశంలో అమలవుతోందని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం దేశంలో పాలన జరగాలని, రాజ్యాంగ ఉల్లంఘనలపై ప్రతి ఒక్కరూ పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ లాంటి మహనీయుల కృషి ఫలితమే నేడు సమాజంలో సమానత్వం విరాజిల్లుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ సారిస్తోందని, రెసిడెన్షియల్ , ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ఉన్నత విద్యాలయాలు నెలకొల్పుతుందన్నారు. అందు కోసం తల్లిదండ్రులు పిల్లల్ని బాగా చదివించాలని, విద్య ద్వారానే ఉన్నత స్థాయికి రాగలమని ఆయన గుర్తు చేశారు. క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ విద్య ద్వారానే జ్ఞానం లభిస్తుందని, అంబేద్కర్ చెప్పినట్లుగా ఆయన సిద్ధాంతాలను అనుసరిస్తూ బాగా చదువుకోవాలని సూచించారు. ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే ఎంతోమందికి నేడు ఎన్నో మంచి పనులు జరుగుతున్నాయన్నారు. ఆయన దేవుడు లాంటి మనిషి అని కొనియాడారు. ఆయన జీవిత చరిత్రపై పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు పెట్టి ఆయన ఘనతను తెలియజేయాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం సమాజానికి ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడమే కాకుండా సమాజానికి సేవ చేయడం కూడా ముఖ్యమంటారు. విద్యార్థులు క్రమశిక్షణ, ఉన్నత చదువుల ద్వారా ఏదైనా సాధించగలరన్నారు. ఇంట్లో ఒక మహిళ చదువుకుంటే ఆ ఇంటి మొత్తానికి జ్ఞానాన్ని పంచుతుందని , మహిళలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులను ముఖ్య అతిథులు శాలువా, మెమొంటోతో సత్కరించారు. కళాకారులు తమ ఆట పాటలతో ఆకట్టుకున్నారు ఈకార్యక్ర మంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంధం నాగరాజు, ఉపాధ్యక్షులు చిరంజీవి,



సభ్యులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు, కళాకారులు, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఎయిర్పోర్టులో కలకలం.. లగేజ్ బ్యాగ్ లో పేలిన సెల్ ఫోన్ బ్యాటరీ




శంషాబాద్ ,ఏప్రిల్ 14;( లోకల్ గైడ్):శంషాబాద్ ఎయిర్పోర్టులో కలకలం రేపిన ఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. ఎయిర్పోర్ట్ పోలీస్ అధికార వర్గాల వివరాల ప్రకారం.. చత్తీస్గఢ్ రాజధాని రాయపూర్ కు చెందిన ఓ ప్రయాణికుడు శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు రాయపూర్ వెళ్లేందుకు రావడం జరిగింది. ఎయిర్పోర్ట్ నిబంధనల ప్రకారం విమానం ఎక్కే ముందు బ్యాగేజ్ స్కానింగ్ ఉంటుంది. సదర్ ప్రయాణికుడి బ్యాగు స్కాన్ చేస్తుండగా అతని బ్యాగులోని సెల్ ఫోన్ బ్యాటరీ ఒకసారిగా పేలిపోయి పొగలు రావడం జరిగింది. దీంతో అందరూ భయాందోళనకు గురయ్యారు. వెంటనే ఫైరింగ్,, భద్రతా సిబ్బంది అప్రవతమే చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనతో రాయపూర్ వెళ్లాల్సిన విమానం కూడా ఆలస్యంగా బయలుదేరడం జరిగింది. ఐటెం ఎండ్.

## ఎన్పీడీసీఎల్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భముగా సూపరిండెంట్ ఇంజనీర్ ఈ శ్రీనివాస చారి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరత్న , రాజ్యాంగ నిర్మాత , రాజ్యాంగంలో అందరికీ సమానాలు అవకాశాలు కలగజేసి బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసి రాజ్యాంగం ద్వారా ప్రపంచంలోనే భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన గొప్ప మార్గదర్శి అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో డి ఈ లు బాబురావు , వెంకటేశ్వరరావు , రామారావు , బద్రు , సివిల్ డీఈ వెంకటేశ్వర్లు , నాగేశ్వరరావు , దాసు సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ జి శ్రీధర్ , రెవిన్యూ అధికారి కే శ్రీధర్ , రామ్ దాసు , యూనియన్ నాయకులు సత్యనారాయణరెడ్డి , శేషగిరి రావు , శ్రీనివాస్ , ప్రసాద్ , ఇంజనీర్స్ నాయకులు ఆనంద్ , కిరణ్ , కిరణ్ చక్రవర్తి , రామకృష్ణ , శంకర్ , నాగేశ్వరరావు , నరేష్ కుమార్ , నాగమల్లేశ్వరరావు , ఖాదర్ బాబా , మధుసూదన్ రావు , కోఖ్యా , ఏ ఏ ఓ సీతారామ గోపాల్ , ఎం ప్రసాద్ , జయ ప్రకాష్ , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు .



## అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించిన మహానుభావుడు అంబేద్కర్

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

ఈదులపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక మరియు ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత అని ఆయన కేవలం ఒక కులానికో,వర్గానికో పరిమితమైన నాయకుడు కాదని,సమస్త మానవాళి సమానత్వం కోసం పోరాడిన విశ్వమానవుడని,బహుముఖ ప్రజ్ఞాశాలిగా దేశ నిర్మాణంలో ఆయన పాత్ర అద్వితీయమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రెడ్డి అన్నారు. నందిగామ మండలం ఈదులపల్లి గ్రామంలో డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ అపారమైన మేధస్సు,కుల నిర్మూలన పోరాటం,దళితుల మరియు మహిళల హక్కుల కోసం ఎంతో చేసిన కృషి చేశారని,అంటరానితనాన్ని రూపుమాపి,సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన ఆయన అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించి,భారతదేశ ప్రగతికి బాటలు వేశారని వారి ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళదామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈదులపల్లి సర్పంచి సులోచన గణేష్ గౌడ్,ఉపసర్పంచ్ సంధ్య శేఖర్,మోత్కూలగూడ సర్పంచ్ లావణ్య రమేష్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మామిడి పల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి,మొదల్లగూడ సర్పంచ్ పెంద్యాల అరుణ రాజు,నాగులపల్లి సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి,మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కార్త్న రవీందర్,మాజీ సర్పంచులు రాజుగౌడ్,స్వామి,నర్సిములు,మోత్కూలగుడ ఉపసర్పంచ్ నర్సిములు,మామిడిపల్లి ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు,వీర్లపల్లి ఉపసర్పంచ్ నాగయ్య,ఈదులపల్లి మాజీ ఉపసర్పంచ్ గాయత్రీ శ్రీహరి, నాయకులు ముత్యాల నర్సిములు గౌడ్,జయరాం గౌడ్,అశోక్ చారి,అప్సర్ ఖాన్,సత్యనారాయణ,పలు గ్రామాల వార్డు మెంబెర్స శ్రీపాల్ రెడ్డి,కారే శ్రీకాంత్,ప్రభాకర్,కుంటేలా నర్సిమ,పూర్ణ,కుమార స్వామి, అనూష శ్రవణ్ గౌడ్,శ్రీధర్ గౌడ్, హన్మంత్ గౌడ్,వడ్ల మౌనిక ప్రవీణ్,యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ



నారాయణపేట ఏప్రిల్ 14( లోకల్ గైడ్:మాగనూర్ మండల కేంద్రం లో రోడ్డు భద్రత నియమాలు పాటించాలనీఆలైవ్--అరైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అంబేద్కర్ విగ్రహాశీ ముందు మాగనూరు ఎస్సై అశోక్ బాబు గ్రామస్తులకు ప్రతిజ్ఞ చేయించారు.హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండా మద్యం తాగి వాహనాలు నడపరాదని క్షేమంగా ఇంటికి చేరాలని రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, సర్పంచ్, దండు జనార్ధనమ్మ, మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జి నరసింహారెడ్డి శివరామిరెడ్డి మాజీ సర్పంచ్ పెద్దింటి రాజు, ఉప సర్పంచ్ పెద్దింటి రాజు వార్డు సభ్యులు వివిధ పార్టీ నాయకులు బైక్ రైడర్స్, ట్రాక్టర్ డ్రైవర్స్, ఆటో డ్రైవర్స్, గ్రామస్తులు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## 10.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం: రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి



నారాయణపేట ఏప్రిల్ 14:( లోకల్ గైడ్:నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో టాస్క్ ఫోర్స్, రూరల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి దామరగిద్దకు చెందిన సబేరా బేగం ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 10.5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. డిటి పంచనామా నిర్వహించి, సబేరా బేగం పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూప్రభుత్వం పేదల కోసం పంపిణీ చేసే పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచడం, రవాణా చేయడం లేదా ఇతరులకు విక్రయించడం వంటి చర్యలు చట్ట విరుద్ధమని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలు ఇలాంటి అక్రమాల గురించి సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

తంగళ్లపల్లి సర్పంచ్ చందన గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు




లోకల్ గైడ్ కొందుర్గు( లోకల్ గైడ్:కొందుర్గు మండల పరిధిలోని తంగళ్లపల్లి గ్రామం లో సర్పంచ్ చందనా గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో డా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్పంచ్ చందన గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని భారత రాజ్యాంగం రూపకల్పన చేసిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మరియు వార్డు మెంబెర్స్ యువజన సంఘం నేతలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా..

నివాళులు అర్పించిన జర్నలిస్ట్ బూర్గుల రమేష్..



( లోకల్ గైడ్ షాద్ నగర్)భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఫరూఖ్ నగర్ మండల పరిధిలో బూర్గుల గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన జర్నలిస్ట్ బూర్గుల రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప పునాది అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని గుర్తు చేశారు. పాత్రికేయ వృత్తి ప్రజాస్వామ్యానికి నాల్గో స్థంభమని, అంబేద్కర్ చూపిన మార్గంలో న్యాయం, నిజాయితీ, సమానత్వం కోసం పనిచేయడం ప్రతి జర్నలిస్ట్ బాధ్యత అని పేర్కొన్నారు..

## మంచిర్యాలలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అదేవిధంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత మంచిర్యాలలో ఐఎంఎ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఐఎంఎ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎస్సీ ఎస్టీ,బీసీ,మైనార్టీల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్,ఎసిపి ప్రకాష్,మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,పలువురు కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ మార్గంలోనే నడవాలి




( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్నగర్ పట్టణంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహానుభావుడని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతపై ఆయన చూపిన దారిలోనే దేశం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ గారి సేవలు అపారమని, ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత విద్యపై దృష్టి పెట్టి సమాజంలో మార్పు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ ఎస్సి ఎస్టి కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్, బీఆర్ఎస్ అధ్యక్షులు నటరాజన్, లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, అనిత రఘునాథ్ యాదవ్, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, నందకిషోర్, జూపల్లి శంకర్, నాయకులు రవి యాదవ్, సలీం, బిక్షపతి, నర్సింగరావు, వినోద్, పాండు, అభిలాష్, మహమూద్, శీలం శ్రీకాంత్, సంజు నాయక్, రఘు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో నకిలీ గుడ్‌నైట్ రీఫిల్స్ విక్రయ కేంద్రాలపై పోలీసుల దాడి

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి) నకిలీ దోమల నివారణ ఉత్పత్తుల విక్రయాలను అరికట్టేందుకు తెలంగాణ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. భారత దేశ ప్రముఖ హౌస్‌హోల్డ్ ఇన్‌సెక్టిసైడ్ బ్రాండ్ అయిన 'గుడ్‌నైట్' మాతృ సంస్థ 'గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్' ( జి సి పి ఎల్) ప్రతినిధులతో కలిసి పోలీసులు హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భారీ మొత్తంలో నకిలీ గుడ్‌నైట్ లిక్విడ్ వేపరైజర్ ( ఎల్.వి) రీఫిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జి సి పి ఎల్ దర్యాప్తు సంస్థ అందించిన సమాచారం మరియు సహకారంతో నిర్వహించిన ఈ ఆపరేషన్, మార్కెట్‌లో నకిలీ ఉత్పత్తుల చలామణీని అదుపు చేయడంలో కీలక పాత్ర పోషించనుంది. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఇలాంటి నకిలీ వస్తువులను విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఈ దాడులు ఒక కీలకమైన అడుగుగా పోలీసులు చెబుతున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్‌లోని జాంబాగ్‌లో పోలీసులు మరియు దర్యాప్తు బృందాలు సంయుక్తంగా నిర్వహించిన మెరుపు దాడిలో భారీ ఎత్తున నకిలీ ఉత్పత్తులు పట్టుబడ్డాయి. నకిలీ గుడ్‌నైట్ రీఫిల్స్‌ను నిల్వ ఉంచిన ఒక హోల్‌సేల్ వ్యాపార కేంద్రంపై దాడి చేసిన అధికారులు, సుమారు 3,600 నకిలీ గుడ్‌నైట్ రీఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ అక్రమ వ్యవహారానికి పాల్పడిన నిందితులపై కాపీరైట్ చట్టం 1957లోని సెక్షన్ 63 మరియు భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 318 (4) కింద ఎఫ్‌ఐఆర్ ( ఎఫ్‌ఐఆర్) నమోదు చేశారు. మార్కెట్‌లో అక్రమంగా వ్యాప్తి చెందుతున్న ఇలాంటి ప్రమాదకరమైన ఉత్పత్తులను అరికట్టేందుకు, ఈ కేంద్రానికి సంబంధించిన పంపిణీ లింకులు మరియు సరఫరా నెట్‌వర్క్‌లను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ మరియు ఇతర పొరుగు రాష్ట్రాలకు ఈ నకిలీ ఉత్పత్తుల సరఫరా సాగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.నకిలీ వస్తువుల వ్యాపారం చేసే వారికి ఈ దాడి ఒక హెచ్చరిక అని పోలీసులు పేర్కొన్నారు. వినియోగదారుల నమ్మకాన్ని కాపాడటమే కాకుండా, వారి ఆరోగ్యానికి భద్రత కల్పించడంలో గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ( జి సి పి ఎల్) అంకితభావంతో పనిచేస్తోందని ఈ చర్య స్పష్టం చేస్తోంది. నకిలీ ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.ఈ వ్యవహారంపై గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, సీఎంఓ, అశ్విన్ మూర్తి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నకిలీ ఉత్పత్తులు విస్తరించడం ఎఫ్ఎంసీజీ పరిశ్రమకు ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. అసలైన వస్తువులను పోలి ఉండే ఇటువంటి నకిలీ ఉత్పత్తులు కేవలం చట్టవిరుద్ధమే కాకుండా, ప్రజల ఆరోగ్యానికి ఎంతో హానికరమని ఆయనహెచ్చరించారు.వినియోగదారులకు మెరుగైన సేవలను అందించేందుకు వీలుగా వినూత్న ఉత్పత్తుల అభివృద్ధి కోసం తమ సంస్థ ఆదాయంలో గణనీయమైన భాగాన్ని కేటాయిస్తుందని, హోమ్ ఇన్‌సెక్టిసైడ్ విభాగంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న గుడ్‌నైట్ అందుకు ఒక నిదర్శనమని ఆయన తెలిపారు. తమ పంపిణీ నెట్‌వర్క్, స్థానిక అధికారులు మరియు వినియోగదారుల సహకారంతో తాము క్రమం తప్పకుండా ఉత్పత్తుల నాణ్యతను చెక్ చేస్తూనే ఉంటామని వెల్లడించారు. తెలంగాణ పోలీసు అధికారులతో కలిసి చేపట్టిన ఈ చర్య ద్వారా రాష్ట్రంలోని నకిలీ గుడ్‌నైట్ ఉత్పత్తుల తయారీదారులు, పంపిణీదారులు మరియు విక్రేతలకు తగిన గుణపాఠం జరిగిందని అశ్విన్ మూర్తి పేర్కొన్నారు.మార్కెట్‌లో నకిలీ గుడ్‌నైట్ ఉత్పత్తులు చలామణీలో ఉన్నందున, వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని మరియు అసలైన సేల్స్ ఇన్‌వాయిస్ (రసీదు) ఉన్న చోట మాత్రమే కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. ఎక్కడైనా నకిలీ గుడ్‌నైట్ ఉత్పత్తులు ఉన్నాయని అనుమానం వచ్చినా లేదా ఎవరైనా హోల్‌సేల్ మరియు రిటైల్ వ్యాపారులు వీటిని విక్రయిస్తున్నట్లు గమనించినా వెంటనే గోద్రెజ్ సంస్థకు ఫిర్యాదు చేయవచ్చు. అలాంటి సమాచారాన్ని ఝతీవవఏస్త్రశీఎతీవయఎజూ.ఎశీఎ అనే ఈమెయిల్ అడ్రస్‌కు పంపవచ్చు లేదా 1800-266-0007 అనే నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సంస్థ ప్రతినిధులు కోరారు.




## బాలానగర్‌లో అంబేద్కర్ విగ్రహం బాబాసాహెబ్ ఆశయాలకు ప్రతీకగా ఘనంగా జయంతి వేడుకలు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి)రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బాలానగర్ ప్రాంతంలో అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించే విధంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. దళిత సోదరుల ఐక్యత, స్వాభిమానం, సామాజిక న్యాయం పట్ల కట్టుబాటును చాటేలా ఈ వేడుకలువిశేషంగాఆకట్టుకున్నాయి.తెలంగాణ రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు ఆదిముళ్ల రాము అధ్యక్ష పదవిలో ఉన్న సమయంలో, బాలానగర్ ప్రధాన రహదారిపై అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు తీసుకున్న చొరవ విశేషంగా ప్రశంసలు అందుకుంది. ఈ విగ్రహ ప్రతిష్ఠాపనకు కూకట్పల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు సహకారం అందించగా, విగ్రహ దాత నోముల సుదీప్ పటేల్ ఈ కార్యం విజయవంతమైంది.దళిత సమాజం అత్యంత గొప్ప పండుగగా భావించే అంబేద్కర్ జయంతి వేడుకలను మరింత వైభవంగా నిర్వహించాలనే సంకల్పంతోనే ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు ఆదిముళ్ల రాము పేర్కొన్నారు. ఈ విగ్రహం ద్వారా బాబాసాహెబ్ ఆశయాలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయని, సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ రోజు జరిగిన జయంతి కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు, విగ్రహ దాత నోముల సుదీప్ పటేల్లి,స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, విగ్రహ వ్యవస్థాపకుడు ఆదిముళ్ల రాము, సుంకే దీప్తి, సుంకే రమణ్ కుమార్, మేడి అశోక్, గిడిమెట్ల రమేష్, అమర్నాథ్, నల్ల విల్సన్, కలమూరి శ్రీనివాస్ రావు, చింతా నర్సింగ్, సూర్య నారాయణ, మహంకాళి శంకర్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో బాబాసాహెబ్ చూపిన మార్గం, ఆయన సాధించిన విజయాలు, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. సమాన హక్కులు, విద్య, స్వాభిమానం, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకలను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. బాలానగర్ ప్రాంతంలో ఈ కార్యక్రమం సామాజిక చైతన్యానికి కొత్త దిశగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## మారుమూల పల్లె నుంచి మార్కుల శిఖరానికి



బైపిసిలో కీర్తన ప్రభంజనం!

ఇంటర్‌లో 971 మార్కులతో మెరిసిన బ్రాహ్మణపల్లి విద్యార్థిని

జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో ప్రతిభ చాటిన పట్టుదల

గ్రామస్తులు, కళాశాల యాజమాన్యం హర్షం

ఖమ్మం :లోకల్ గైడ్ :పట్టుదల ఉంటే పేదరికం, మారుమూల ప్రాంతం అడ్డుకాదని నిరూపించింది ఆ విద్యార్థిని. ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాలి కీర్తన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటి గ్రామ గర్వకారణంగా నిలిచింది. గాలి గోపాలరావు, రాధా లక్ష్మి దంపతుల కుమార్తె అయిన కీర్తన, ఖమ్మంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో బైపిసి ద్వితీయ సంవత్సరం పూర్తి చేసి, 1000 మార్కులకు గాను 971 మార్కులు సాధించి జిల్లాలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది.గురుకులాల ఘనత కీర్తన కృషికీర్తన విద్యార్థి దశ నుంచే చదువులో అత్యంత ప్రతిభ కనబరిచేది. ఐదవ తరగతి వరకు స్వగ్రామమైన బ్రాహ్మణపల్లిలోనే చదివిన ఆమె, ఆపై ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు పెనిబల్లి మండలం లంకపల్లిలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించింది. అక్కడ ఉత్తమ ఫలితాలు సాధించడంతో, ఎంట్రన్స్ ద్వారా ఖమ్మం జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల కళాశాలలో సీటు దక్కించుకుంది. నేడు ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించి తన పట్టుదలను చాటుకుంది.గ్రామంలో పండుగ వాతావరణంఒక మారుమూల గ్రామం నుండి వచ్చి, రాష్ట్ర స్థాయికి పోటీ పడేలా మార్కులు సాధించడంతో బ్రాహ్మణపల్లిలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కీర్తన విజయం తమ గ్రామానికి తీరని గౌరవాన్ని తెచ్చిపెట్టిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తన కుమార్తె సాధించిన ఈ విజయం పట్ల తల్లిదండ్రులు ఉద్వేగానికి లోనయ్యారు.కళాశాల యాజమాన్యం అభినందనలుకీర్తన సాధించిన అద్భుత ప్రతిభకు గాను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. క్రమశిక్షణ, నిరంతర కృషి వల్లే ఈ ఫలితం సాధ్యమైందని వారు పేర్కొన్నారు. తన ఉన్నత చదువులకు మార్గదర్శనం చేస్తూ, విద్యాబోధన అందించిన జ్యోతిబాపూలే గురుకుల కళాశాల సిబ్బందికి కీర్తన మరియు ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో మంది గ్రామీణ విద్యార్థులకు కీర్తన విజయం నేడు ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తోంది.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత...

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్..




బెల్లంపల్లి (లోకల్ గైడ్)రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పిలుపునిచ్చారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో అంబేద్కర్135వ జయంతి పురస్కరించుకొని కాంటా చౌరస్తాలో మంగళవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు నేతృత్వంలో మంగళవారం రోడ్డు భద్రత ప్రతిజ్ఞ నిర్వహించారు.భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్135వ జయంతి పురస్కరించుకుని వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో బెల్లంపల్లి కాంటా ఏరియా అంబేద్కర్ కాంటా చౌరస్తా వద్ద అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రోజు రోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ,యువతలో సాధారణ ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన పెంపొందించడం,ప్రాణ నష్టాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అని సిఐ తెలిపారు.ఇతరుల తప్పుల వల్ల జరిగే ప్రమాదాలను ముందుగానే ఊహించి అప్రమత్తంగా వాహనం నడపాలని,సిగ్నల్ జంపింగ్,రాంగ్ రూట్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు.ద్విచక్ర వాహనదారులు ఐఎస్ఐ మార్క్ హెల్మెట్,కారులో ప్రయాణించే ప్రతిఒక్కరు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.అతివేగం ప్రాణాలకే ప్రమాదమని,డ్రంక్ అండ్ డ్రైవ్ చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.జీబ్రా క్రాసింగ్,ఫుట్‌పాత్‌ల వినియోగంపై అవగాహన కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అన్నారు.ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని,హెల్మెట్,సీట్ బెల్ట్ తప్పక ధరిస్తామని,అతివేగంగా,నిర్లక్ష్యంగా వాహనాలు నడపబోమని,రహదారి ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని స్థానిక ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి,వైస్ చైర్మన్‌రాగం శెట్టి సతీష్,పలువురు వార్డు కౌన్సిలర్లు,దళిత సంఘాల నాయకులు,ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులు,స్థానిక ప్రజలు,వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

- చరిత్ర ఉన్నంతకాలం ఆయన గుర్తుండిపోతాడు.
- ఆయన జీవితం నేటి సమాజానికి ఆదర్శప్రాయం.
- అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.
- అంబేద్కర్-బాబు జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు దొరేటి సుధాకర్.



లోకల్ గైడ్/బంట్వారం:మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్‌బాబు జగ్జీవన్ రామ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు దొరేటి సుధాకర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలు అమూల్యమని కొనియాడారు. పీడిత ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆయన జయంతి వేడుకలు నిర్వహించడం ఆయన మహత్తును చాటుతోందన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కార్యదర్శి రమేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవిందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, బీజేపీ మండల అధ్యక్షుడు మహేష్ యాదవ్, మార్కెట్ కమిటీ సభ్యుడు పోచారం యాదగిరి, ఎంఆర్పీఎస్ మండల ఇన్‌చార్జ్ భరత్ కుమార్, ఎస్సై విమల, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిద్దిరాములు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ జయంతి వేడుకలు.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయం వద్ద భరత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్135వ జయంతి వేడుకలు కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలు కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సమ సమాజ నిర్మాణానికై ఆయన అలుపు ఎరుగని తోడ్పాటు చిరస్మరణీయమని,ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభివృద్ధి అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు.అంబేద్కర్ స్ఫూర్తితో సమానత్వ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమానత్వం,సామాజిక న్యాయం కోసం ఆయన తన జీవితాంతం పోరాడారని అన్నారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తు ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు,అవకాశాలు కల్పించే సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత.ఆయన ఆలోచనలు నేటికీ,ప్రస్తుతానికీ ప్రతి ఒక్కరికి మార్గదర్శకాలు అని అన్నారు.యువత ఆయన స్ఫూర్తితో ముందుకు వచ్చి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలిని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి,వైస్ చైర్మన్ రాగం శెట్టి సతీష్,మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చర్ల విద్యార్థులకు దూర పరీక్ష కేంద్రాల దెబ్బ భవిష్యత్తు సంక్షోభంలో!


స్థానికంగా సెంటర్ లేక ఇబ్బందులు

సగం విద్యార్థులు పరీక్షలకు దూరం

స్థానిక ఎమ్మెల్యే చోరవ చూపాలి

: విద్యార్థుల తల్లిదండ్రులు విన్నపం

చర్ల : లోకల్ గైడ్ :డిగ్రీ మొదటి, రెండు , మూడు, నాలుగు, 5, ఆరు సెమిస్టర్ పరీక్ష 2026 ఏప్రిల్ 20వ తేదీ నుండి జరుగుతున్నవి చర్లలో చదువుతున్న గౌతమి కళాశాల మరియు భద్రాద్రి కళాశాల విద్యార్థిని విద్యార్థులకు చర్ల నుండి 60 కిలోమీటర్లు దూరమున్న భద్రాచలంలో పరీక్షా కేంద్రాన్ని వేయడం జరిగింది ఈ పరీక్షా కేంద్రానికి రోజు వెళ్లి రావడానికి సుమారు 350 నుంచి 400 రూపాయలు ఖర్చవుతుంది .. వీరు చర్ల చుట్టుపక్కల ఉన్న సుమారు 40 కిలోమీటర్లు దూరం నుండి చర్ల వచ్చి చదువు తున్నాన్నారని, వీరిని భద్రాచలం పరీక్షా కేంద్రం వేయడం వల్ల చాలామంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు హాజరు కాలేకపోతున్నారు. ఈ ఎండాకాలం ఎండలు విపరీతంగా రావడం రోడ్డు సరిగ్గా లేకపోవడం రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని చర్లలో పరీక్ష కేంద్రం నిర్వహించాలని విద్యార్థి విద్యార్థి తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ఉదయం పరీక్షకు హాజరు కావాలంటే ఉదయం నాలుగు గంటలకే లేచి చర్ల బస్టాండ్ కి 6 గంటల లోపు రావాలి. బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల మ్యాజికులకు, ఆటోలో వెళ్లడం సొంత బండ్లపై వెళ్లడం ప్రమాదాలు గురవడానికి కారణం అవుతుంది. సాయంత్రం 6 గంటల తర్వాత బస్సు సౌకర్యం కానీ ఆటో సౌకర్యం కానీ సమయానికి లేవు. ఇంటికి చేరేలోపు రాత్రి 9అవుతుంది దీని కారణంగా విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.. స్థానిక ఎమ్మెల్యే. చొరవ తీసుకొని పరీక్షా కేంద్రాన్ని చర్ల లో వచ్చేలా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.




సుదూర పరీక్ష కేంద్రంతో విద్యార్థుల ఇక్కట్లు...

చర్ల : చర్ల లోని స్థానిక ప్రవేటు డిగ్రీ కళాశాల లు రెండు ఉండగా వీరికి మండల కేంద్రం నుంచి సుమారుగా 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న భద్రాచలంలో ఉన్న కళాశాల లలో పరీక్ష కేంద్రం కేటాయించారు. చర్ల చుట్టుపక్కల గిరిజన గ్రామాలలోని విద్యార్థులు మండల కేంద్రం చేరుకొని అక్కడినుంచి అనేక కష్టాలతో భద్రాచలం వెళ్లి పరీక్షలు రాయవలసి వస్తుంది. ఈ కాలేజీ లలో అత్యధికంగా చదివే విద్యార్థులు గిరిజన విద్యార్థులు అవడం చేత పరీక్ష రాయడం కోసం వెళ్లడానికివారికి ఆర్థికంగా ఇబ్బంది కలుగుతుంది. ఇందువల్ల ప్రతి సంవత్సరం దాదాపు 50% కి మించిన విద్యార్థులు పరీక్షలు రాయకుండా ఆబ్సెంట్ అవుతున్నారు.వారి భవిష్యత్ డిగ్రీ అవకుండానే ముగుస్తుంది. ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంలో స్పందించి స్థానికంగా పరీక్షలకు సెంటర్ ఏర్పాటు చేసేలా దృష్టి సారించాలని సత్వరమే పరీక్ష కేంద్రం చర్లలో ఏర్పాటు చేయాలని పలువురు విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు

# సమ సమాజ నిర్మాణం కోసం డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారు.

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పరిగి డివిజన్ కార్యదర్శి బి. మల్లేష్.

.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పరిగి లో ఘనంగా డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు.

కార్యకర్తలు



లోకల్ గైడ్, పరిగి.:దేశంలోనీ ప్రతి మనిషికి సమాన హక్కులు రావాలని, అలాగే ప్రతి పౌరుడికి స్వేచ్ఛ స్వతంత్రం, సమానత్వం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పరిగి డివిజన్ కార్యదర్శి బి.మల్లేష్ అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను పరిగి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు,కార్యకర్తలు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పరిగి డివిజన్ కార్యదర్శి బి. మల్లేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిగి డివిజన్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ కుల వివక్షను తీవ్రంగా వ్యతిరేకించి, ప్రతిమనిషికి సమాన హక్కులు కల్పించడం కోసం అంబేద్కర్ పోరాడారనీ అన్నారు .భారత రాజ్యాంగాన్ని రూపొందించి, ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం కల్పించే విధంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించారన్నారు. విద్య పొందండి సంఘటితం అవ్వండి,పోరాడండి అనే సందేశంతో ప్రజలను చైతన్యపరిచారన్నారు. అన్యాయాలు, అసమానతలను తొలగించడానికి జీవితాంతం అంబేద్కర్ కృషి చేశారన్నారు. ఆర్థిక శాస్త్రం, న్యాయ శాస్త్రం,రాజకీయాల్లో అనుభవం కలిగిన వ్యక్తిగా డా.బీ.ఆర్ అంబేద్కర్ కు గుర్తింపు కలదన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆర్థికవేత్తగా,రాజకీయ వేత్తగా, చేసిన కృషికి దేశం ఆయనకు భారతరత్న బిరుదును అంబేద్కర్ కు ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.దేశంలో అంతరాలు లేని సమ సమాజం కోసం అలుపెరుగని పోరాటశీ చేసిన యోధుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పరిగి డివిజన్ కార్యదర్శి బి. మల్లేష్ ,నా యకులు జె.శివకుమార్,మల్లేష్,నరేష్, ప్రకాష్,రాజు,వెంకటయ్య, ఆంజలయ్య,శ్రీనివాసులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మురుమూరు గ్రామంలో ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



ములుగు జిల్లా, వాజేడు : లోకల్ గైడ్ :రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను వాజేడు మండలం మురుమూరు గ్రామపంచాయతీ పరిధిలోని గణపురం (మొట్లగూడెం) గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జయంతి కమిటీ అధ్యక్షుడు కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేడుకలకు మురుమూరు గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం సుభద్ర, ఉపసర్పంచ్ కుంజ సుజాత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ సుభద్ర జై భీమ్ జెండాను ఆవిష్కరించి జై భీమ్ నినాదాలతో ప్రజలను ఉత్తేజపరిచారు.ఈ సందర్భంగా కుమ్మరి రాంబాబు మాట్లాడుతూ భారతదేశ దిశను మార్చిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. దేశంలో ఆర్బీఐ స్థాపన, కార్మిక చట్టాల అమలు, మహిళల హక్కుల పరిరక్షణ వంటి అనేక అంశాల్లో అంబేద్కర్ ఆలోచనలు కీలక పాత్ర పోషించాయని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు కల్పించడంలో హిందూ కోడ్ బిల్ ప్రాధాన్యతను గుర్తుచేశారు.అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టుకొని బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జనగం కేశవరావు, జాడి ప్రభాకర్, కుమ్మరి సరబాబు, సాధనపల్లి మోహన్ రావు, గ్రామస్తులు చిచ్చడి రాఘవులు, జనగం కమల, గట్టుపల్లి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.

ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి

పరిగిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు.

.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే.

. పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

లోకల్ గైడ్, పరిగి.:ప్రతి ఒక్కరూ భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు కొనసాగించాలని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పరిగి పట్టణ పరిధిలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని గుర్తు చేసుకున్నారు. ప్రపంచ దేశాలలో కంటే మన దేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని రచించారన్నారు.సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం చేసిన కృషి అపారమని వారన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని,యువత చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడం ప్రతి భారతీయుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, లాల్ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతికూలతలపై స్ఫూర్తిదాయక విజయానికి అంబేద్కర్ జీవితం

నిదర్శనం..గవర్నర్ శివప్రతాప్ శుక్లా



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం లోక్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ..డాక్టర్ అంబేద్కర్‌ను భారతదేశపు గొప్ప మహానుభావులలో ఒకరిగా, రాజ్యాంగ ప్రధాన రూపశిల్పిగా కొనియాడారు. ప్రతికూల పరిస్థితుల మధ్య మానవ సంకల్పం సాధించిన విజయానికి అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన దార్శనిక సంఘ సంస్కర్తగా, ప్రముఖ న్యాయకోవిదుడిగా న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల సాధికారత కోసం జీవితాంతం కృషి చేశారని అన్నారు. పేదలు, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణలో అంబేద్కర్ విశేష సేవలు అందించారని గవర్నర్ గుర్తుచేశారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ మైనదని పేర్కొంటూ, దాని విలువలు, ఆదర్శాల పట్ల ప్రతి పౌరుడు నిబద్ధత కలిగి ఉండాలని సూచించారు. బాబాసాహెబ్ ప్రతిపాదించిన ఐక్యత, సౌభ్రాతృత్వ స్ఫూర్తితో ముందుకు సాగాలని, సమానత్వం, న్యాయం కలిగిన సమ్మిళిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్, లోక్‌భవన్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చర్లలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం : ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



చర్ల : లోకల్ గైడ్ :దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అధికారులు, రాజకీయ నాయకులు, సర్పంచ్‌లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన దార్శనికుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి కృషి కొనసాగుతోందని, చర్ల మండలంలోని సత్యనారాయణపురంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, ఏటీసీ కేంద్రం ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. తహసీల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో కె ఈదయ్య మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లనే అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం, సమాన హక్కులు లభిస్తున్నాయని చెప్పారు. చర్ల సీఐ రాజు వర్మ మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజల కోసం కృషి చేసిన మహానుభావుడని, ఆయన చూపిన మార్గంలో విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఆర్. నర్సిరెడ్డి, పి. కేశవ్, పంచాయతీ కార్యదర్శి తోకల సురేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, కొటెరు శ్రీనివాసరెడ్డి, బండారు రామకృష్ణ, చీమలమర్రి మురళీకృష్ణ, పోలిన లంక రాజు, కొత్తపల్లి రామాంజనేయులు, పామర్రు బాలాజీ, ఇందల బుచ్చిబాబు, కొంగూరు రమణారావు, తడికల లాలయ్య, మచ్చా రామారావు, దొడ్డా ప్రభుదాస్, కొంగూరు నరసింహారావు, బందెల చంటి, ఎడెల్లి గణపతి, మచ్చ రాజా, మచ్చ వీరభద్రం, మోత్కూరి ప్రభాకర్, పొడుపుగంటి సమ్మక్క, కట్ట అమ్మాజీ, అలవాల కృష్ణ, నరసింహమూర్తి, కాళ్ళ కృష్ణ, తోటమల్ల విజయరావు, కారంపూడి సాల్మన్, కొప్పుల రాంబాబు, కొంగూరు సత్యనారాయణ, కొంగూరు శ్యామసుందర్, మేడబత్తిని గోవర్ధన్, చిట్టిమల్ల మురళి, మైపా జోగారావు, ముసలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

....ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

దమ్మపేటలో ఘనంగా బాబాసాహెబ్ 135వ జయంతి వేడుకలు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : సామాజిక న్యాయం, సమానత్వం మరియు రాజ్యాంగ పరిరక్షణ అనే మహత్తర విలువలను దేశానికి అందించిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కొనియాడారు. మంగళవారం దమ్మపేట మండల కేంద్రంలో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు నేటి ఆధునిక సమాజానికి దిక్సూచి వంటివని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడుస్తూ విద్య, సమాన హక్కులు, సామాజిక అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. వివక్ష లేని సమాజ నిర్మాణమే బాబాసాహెబ్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. ఈ వేడుకల్లో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగపతి, సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి. ఏఎంసీ చైర్మన్ వాసం రాణి, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ వర్గాల ప్రజలు, అంబేద్కర్ అభిమానులు బాబాసాహెబ్ నామస్మరణతో దమ్మపేట వీధులను మార్మోగించారు.

## అక్రమ సారా విక్రయదారులకు నోటీసులు జారీ
## కుర్నపల్లిలో నాటు సారా, బెల్ట్ షాపులపై ఉక్కుపాదం



చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కుర్నపల్లి గ్రామపంచాయతీలో నాటు సారా మరియు బెల్ట్ షాపుల నిర్మూలనకు గ్రామ పాలకవర్గం, ప్రజలు నడుం బిగించారు. సర్పంచ్ శ్యామల తిరుపతి రావు, ఉపసర్పంచ్ మడివి శ్రీను, వార్డు సభ్యులు శ్యామల అంతరావు, కొమరం బాపనమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని బెల్ట్ షాపులు, సారా బట్టీలను తక్షణమే మూసివేయాలని కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇర్ప రాజబాబు, శ్యామల మాదవి, ఇర్ప సమ్మక్క, కొమురం వెంకటేశ్వర్లు, ఇర్ప నరసింహారావు, రమేష్‌లతో పాటు గ్రామ యువత, ముఖ్యంగా మహిళా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. గ్రామంలో అక్రమంగా కొనసాగుతున్న బెల్ట్ షాపుల నిర్వాహకులు, సారా బట్టీల యజమానులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. నాటు సారా వల్ల కలిగే అనర్థాలను అరికట్టి, కుర్నపల్లిని మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థులందరూ ఏకమై చర్యలు చేపడుతున్నారు.

## సమాజంలోని అసమానతలను తొలగించేందుకు
## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారు.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): సమాజంలోని అసమానతలు తొలగించేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని విఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పీ కార్తీక్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ లో జరిగిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ముందుగా చౌరస్తాలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... భారతదేశ సమగ్ర అభివృద్ధి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఒకప్పుడు కుల వివక్షత, వర్గ వివక్షత, ప్రాంతీయ వివక్షత ఉండేది అన్నారు. అయితే నేడు ఉన్నాడు... లేనోడు అనే దుస్థితితులు నెలకొన్నాయన్నారు. అందుకోసం నేటి సమాజంలో ఇలాంటి ఆర్థిక అసమానతలను రూపుమాపేందుకు అందరు సమస్యగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో ఏ మున్సిపాలిటీలో లేని ఏ ప్రాంతంలో కూడా మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాలకు ప్రభుత్వం నుంచి నిధులు అందటం లేదని, ఒక్క రాజేంద్ర నగర్ సర్కిల్ కు నిధులు మంజూరు కావటం అదృష్టమన్నారు. ఇక అత్యవసర, సేవ కార్యక్రమాలకు నిధులు సేకరించాలని తన వంతుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు, సోదరి ఏ సదాలక్ష్మి రూ. 5000 ఇవ్వటం ఆదర్శంగా నిలిచారని, నా వంతుగా రూ. 50, 000 అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు కార్తీక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొలను సుభాష్ రెడ్డి, పోరెడ్డి ధర్మారెడ్డి, ఎస్ వెంకటేష్, రాఘవేందర్ యాదవ్, కోరని రవీందర్, గుమ్మడి కుమార్, రాజేష్ యాదవ్, జహీర్ ఖాన్, తిరుపతి రెడ్డి, యాదయ్య, ఎడ్ల కార్తు సూర్యం, వీర్లపల్లి నవీన్, జాలిగం చిత్తారి, పెద్దలు డాక్టర్ శ్రీరాములు, జంగయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు వనం నరసింహ, గుంటి సురేష్, శంకర్రావు, ఉత్సవ కమిటీ సభ్యులు డి రమేష్, పంబాల రాజు, మంత్రి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు డేవిడ్, గౌరవనీ బాలరాజ్, కోయిల జీవందాస్, గోల్కొండ రాజు సుమన్, పెద్ద ఎత్తున అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులు తమ ఆటపాట్లతో ఎంతో అలరించారు.

# అంబేద్కర్ ఆశయాలతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

- ప్రభుత్వ విప్,స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ఏప్రిల్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)అంబేద్కర్ ఆశయాలను లక్ష్యంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ విప్,మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సమాజ అభివృద్ధి, సమానత్వం,ప్రజల ఐక్యత కోసం ప్రభుత్వం దృఢ సంకల్పంతో కట్టుబడి పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో బస్టాండ్ సమీపంలో ఉన్న చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మహబూబ్ నగర్ పట్టణం అంబేద్కర్ కళాభవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకాలని, వాటిని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. భారతదేశం అఖండంగా, ఐక్యంగా, శాంతియుతంగా ముందుకు సాగడానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు.రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించిందని తెలిపారు.“బోధించు,సమీకరించు, పోరాడు” అనే అంబేద్కర్ సూత్రాన్ని ప్రస్తావిస్తూ, సమాజంలో విద్యా ప్రాధాన్యాన్ని పెంపొందించడం అత్యంత అవసరమని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, వసతి గృహాలు, మరియు అవసరమైన మౌలిక సదుపాయాలను



కల్పించేందుకు కృషి జరుగుతోందని వివరించారు. ప్రతి కాలనీ, గ్రామంలో లైబ్రరీలు మరియు స్టడీ సెంటర్లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు చదువుకునే అనుకూల వాతావరణం కల్పిస్తామని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగంలోకి తీసుకువచ్చి వాటిని విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ చర్యల ద్వారా యువతలో చదువుపై ఆసక్తి పెరిగి, సమాజంలో అవగాహన పెరుగుతుందని అన్నారు.సమాజంలో న్యాయం, సమానత్వం అత్యంత కీలకమని, ఎలాంటి సమస్యలు వచ్చినా చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ప్రతి పౌరుడు తన బాధ్యతలను గుర్తుంచుకొని సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైన సాధనమని, ప్రజలు తమ ఓటును సమర్థంగా వినియోగించుకోవాలని అన్నారు. కులం, మతం, డబ్బు వంటి అంశాలకంటే అభివృద్ధి, సేవా భావం, నిష్పక్షపాత నాయకత్వాన్ని చూసి ఓటు వేయాలని, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించే నాయకత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. చిన్న వ్యాపారాలను ప్రోత్సహించాలని, తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, ప్రభుత్వ పథకాల ద్వారా యువత, మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని కోరారు. బ్యాంకింగ్ సదుపాయాలు, రుణాలు, మరియు ఇతర సహాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజ అభివృద్ధికి విద్య, ఐక్యత, న్యాయం మరియు సరైన నాయకత్వం అత్యంత అవసరమని, ఈ నాలుగు మూలస్థంభాలపై ఆధారపడి దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ ప్రతి ఒక్కరూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం అందించడమే కాకుండా బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, సమానత్వం, ఓటు హక్కు కల్పించిన గొప్ప నాయకుడు, సంఘ సంస్కర్త అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆయన జీవిత చరిత్ర చదవాలని,ఆయనజీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికో, వర్గానికో నాయకుడు కాదని, ఆయన భారత దేశపు అన్ని వర్గాలవారికి సమాన హక్కులను కల్పించిన నాయకుడని అన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు.జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ విద్యార్థులు అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు.అంతకు ముందు దళిత, కుల, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక అసమానతలు, అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారుడని పేర్కొన్నారు. కులరహిత సమసమాజ నిర్మాణం కోసం ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సునీత,ఆర్.డి.ఓ నవీన్, కుల సంఘాల నాయకులు కంచి లక్ష్మణ్, బోయపల్లి నర్సింహులు, ఎం. బాలయ్య, మల్లెపోగు శ్రీనివాస్ , జిల్లా అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోని ప్రతిపౌరుడికి
## సమాన హక్కులను అంబేద్కర్ కల్పించారు.

చౌదరిగూడ సర్పంచ్ బోడంపాటి .శ్వేత చంద్రబాబు గౌడ్.

.మాజీ వైస్ ఎంపీపీ బోడంపాటి చంద్ర బాబుగౌడ్.

.గ్రామ పంచాయతీ భవనంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ. జయంతి వేడుకలు.



లోకల్ గైడ్, జిల్లేడు చౌదరి గూడెం.:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప మహనీయుడనీ చౌదరిగూడ సర్పంచ్ బుడంపాటి శ్వేత చంద్రబాబు గౌడ్ , మాజీ వైస్ ఎంపీపీ బోడంపాటి చంద్రబాబు గౌడ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను చౌదరి గూడ గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.సర్పంచి బోడంపాటి శ్వేత చంద్ర బాబు గౌడ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ సమసమాజ నిర్మాణం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు సమానత్వ హక్కులను ప్రతి ఒక్కరికి దక్కే విధంగా రాజంగాన్ని రచించారన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు కొనసాగించేలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ చంద్రబాబు, డిప్యూటీ సర్పంచ్ అజ్జు,కారోబార్ మంగలీ వీరేష్ ,రవి, అంగన్వాడి టీచర్,ఆశా వర్కర్ లు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## అంబేద్కర్ జయంతి
## వేడుకల్లో భగ్గుమన్న ప్రజా సంఘాలు

ప్రజా సంఘాల నాయకుల పేర్లను విస్మరించడంపై నిరసన.

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బహిరంగంగా సమాధానం చెప్పాలి.

కెవిపిఎస్ నాయకులు ఉప్పలి మల్కయ్య.






లోకల్ గైడ్ /తాండూర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో కెవిపిఎస్, సిఐటియు, దళిత, మైనారిటీ సంఘాలు భగ్గుమన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికలో తమ పేర్లను ఎందుకు విస్మరించారని నిలదీశారు. ఈ నేపథ్యంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్)తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ...జై భీమ్ ఉత్సవ కమిటీ వైఖరిని తీవ్రంగా ఎండగడుతూ దళిత,మైనార్టీ నాయకుల పేర్లు ఎందుకు గైర్హాజరయ్యాయి? ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన అవమానమే,లేక ప్రభుత్వమా? అని నిలదీశారు.ఇంతకి అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రభుత్వ కార్యక్రమాలా లేక ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యక్రమమా? స్పష్టం చేయాలి అని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతుంటే ఉత్సవ కమిటీ పాత్ర ఏమిటి?:పేర్లు లేని ఆహ్వాన పత్రికను ముద్రించడంలో ఉత్సవ కమిటీ మౌనం వహించడం వెనుక అంతరార్థం ఏమిటని ప్రశ్నించారు.అసలు ఈ వివక్ష వెనుక ఉన్న 'మాస్టర్ ప్లాన్' ఏంటో ప్రజలకు చెప్పాలి.అణచివేత ధోరణి నశించాలి.ఈ వివక్షపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెంటనే బహిరంగంగా సమాధానం చెప్పాలని మల్కయ్య డిమాండ్ చేశారు.లేదంటే దళిత మరియు మైనార్టీ సంఘాల ఆగ్రహం ఏంటో చవిచూడక తప్పదని, త్వరలోనే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా
## సిద్దిపేటలో లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 14: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ మరియు శ్రీమతి కె. సాయి రమాదేవి గారు, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ & చైర్‌పర్సన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్దిపేట గారి ఆదేశాల మేరకు అంబేద్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం సిద్దిపేట జిల్లా బార్ అసోసియేషన్‌లో జరిగింది. న్యాయ అవగాహన, ఉచిత న్యాయ సహాయం, పేద ప్రజలకు అందుబాటులో ఉన్న న్యాయ సేవలపై నిపుణులు వివరించారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్లు, బార్ అసోసియేషన్ సిద్దిపేటకు చెందిన న్యాయవాదులు పాల్గొని న్యాయ సేవల ప్రాధాన్యతను వివరించారు.

## చర్ల టీ-10 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ ఉత్కంఠభరితం

టీజీఎండీసీ విజేతడ చర్ల పోలీస్ జట్టు రన్నరప్



చర్ల : లోకల్ గైడ్ :చర్లలో నిర్వహించిన టీ-10 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. ఈ మ్యాచ్‌లో టీజీఎండీసీ జట్టు విజేతగా నిలవగా, చర్ల పోలీస్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీజీఎండీసీ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 85 పరుగులకు ఆల్ ఔట్ అయింది. అనంతరం 86 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చర్ల పోలీస్ జట్టు 74 పరుగులకు ఆల్ ఔట్ అయి, 11 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన శ్రీకాంత్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ అవార్డును దొంతు శ్రీనివాస్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు దొంతు సాయి అందజేశారు. మ్యాచ్ అనంతరం విజేత టీజీఎండీసీ జట్టుకు విన్నర్ ట్రోఫీని, రన్నరప్ చర్ల పోలీస్ జట్టుకు ట్రోఫీని తోటమల్ల బాలయోగి, కొట్టేరి శ్రీనివాసరెడ్డి, పోలిన లంక రాజు, కొత్తపల్లి ఆంజనేయులు, కొసరాజు కుమార్ రాజా అందజేశారు. ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించడంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బోళ్ళ వినోద్, కాకా ఆలం ఈశ్వర్ మరియు చర్ల యూత్ కీలక పాత్ర పోషించారు.

## మధ్యాహ్న భోజనంపై
## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నాణ్యతలేమిపై ఆగ్రహం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 14: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి-ఎల్లుపల్లి గ్రామ శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వంటగదిలో ఆహార పదార్థాలను పరిశీలించిన కలెక్టర్, అన్నం, పెరుగు, గుడ్డు, పప్పు, పప్పు చారు మాత్రమే వండినట్లు గమనించారు. చేసిన పప్పు కూర పలుచగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, “సాంబార్ ఇలా ఉంటుందా?” అంటూ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు మెనూ ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించగా, కూరగాయలు ఆలస్యంగా అందాయని సిబ్బంది వివరించారు.కూరగాయలు వచ్చిన నేపథ్యంలో పిల్లలకు ఒక గంట ఆలస్యంగా భోజనం పెట్టాలని, మరో కూర సిద్ధం చేసే వరకు తాను అక్కడే ఉంటానని కలెక్టర్ తెలిపారు. వెంటనే బీరకాయ కూర వండాలని ఆదేశించి, కూర వండే వరకు అక్కడే ఉండి, తరువాత విద్యార్థులకు భోజనం అందించారు.రోజువారీ మెనూను తప్పనిసరిగా పాటించాలని, వంటలు నాణ్యతతో, రుచికరంగా ఉండాలని సూచిస్తూ, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని వంట సిబ్బంది, ఉపాధ్యాయులను కలెక్టర్ కఠినంగా హెచ్చరించారు.

## అన్ని వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక తత్వవేత్త డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఆశయం ఎంతో గొప్పది- చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి.



రాజేంద్రనగర్ (లోకల్ గైడ్ ): ఈ దేశ అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. రాజేంద్ర నగర్ చౌరస్తా లో నిర్వహించిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమంలో అయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక బిజెపి నాయకులు, జయంతి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.... భారతదేశంలోని అన్ని వర్గాలు అన్ని మతాలు ప్రజలందరికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన నిన్న జాతిలో పుట్టినా ఈ దేశంలోని అసమానతలను చూసి తట్టుకోలేక ఆయన ఉన్నతమైన చదువులు చదివి భారతదేశానికి దిక్సూచి లాంటి భారత రాజ్యాంగాన్ని రచించిన ఈ దేశానికి దశ దిశను నిర్దేశించిన గొప్ప మహనీయుడన్నారు. తనకు చిన్నప్పుడు అంబేద్కర్ అంటే ఎవరో తెలియదని అమెరికా కొలంబియా లాంటి దేశాలు ఆయన చరిత్ర ఎంతో గొప్పగా ఉందన్నారు. తర్వాత ఆయన గొప్పతనం ఆయన చరిత్ర తెలుసుకొవడం అదృష్టంగా భావిస్తున్నాను. స్వాతంత్రం అనంతరం మొట్టమొదటి లా మినిస్టర్ గా పనిచేసిన అంబేద్కర్ ప్రజలందరికీ సమన్యాయం కావాలని ఎంతో కృషి చేశారని తెలిపారు. అదేవిధంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మైలార్దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడు కాదని...అందరివాడని నొక్కి చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ దాసరి రమేష్, వైస్ చైర్మన్ నందిగామ నరసింహ, ప్రధాన కార్యదర్శి మంగళవారం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నరసింహ, ఇతర కమిటీ సభ్యులతోపాటు బిజెపి నాయకులు ఎన్ మల్లారెడ్డి, వై శ్రీధర్, పి మల్లేష్ యాదవ్, బాబురావు, ఎస్ విజయ్ కుమార్, సందీప్ ముదిరాజ్, కోరని సదానంద్, కోరని క్రాంతి, గుంటి రాజ్ కుమార్, గుంటి నరేష్, వై గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్ పేట్‌లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్, ముఖ్య అతిథిగా పాల్గొని, డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఆయన మాట్లాడుతూ..సమాజంలో సమానత్వం, న్యాయం, విద్య ప్రాముఖ్యత వంటి విలువలను అంబేద్కర్ ప్రతిపాదించిన విధానం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం సాధనలో ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సంకల్పించారు. కార్యక్రమం శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా రహదారి భద్రతపై అవగాహన....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం పురస్కరించుకుని రెబ్బెన మండలం గోలేటిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు,రెబ్బెన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతు అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని,ఆయన ఆశయాలను వివరించారు.భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ దేశాలలో భారతదేశానికి ఎంతో కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.ఆయన రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అదేవిదంగా రహదారి ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ముఖ్యమని,ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని పేర్కొన్నారు.యువత ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తు సురక్షిత డ్రైవింగ్ చేయాలనీ సూచించారు.వేగ పరిమితులను అతిక్రమించడం,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు.ఈ సందర్భంగా ప్రజలతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో రెబ్బెన సిఐ వెంకట కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.

**అసమానతల తొలగింపునకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయం: రావు పద్మ రెడ్డి.**



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 14(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ జిల్లా కార్యాలయం లో ఘనంగా నివాళులర్పించిన బిజెపి శ్రేణులు.భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత భాగ్యవిధాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను హనుమకొండ హంటర్ రోడ్‌లోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావు పద్మ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం హంటర్ రోడ్డు లోని జిల్లా కార్యాలయం నుండి హనుమకొండ లోని అంబేద్కర్ విగ్రహం వరకు పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.అనంతరం రావు పద్మ రెడ్డి మాట్లాడుతు అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డా అంబేద్కర్ అని, సమాజంలో వేళ్లూనుకున్న అసమానతల తొలగింపునకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బాబాసాహెబ్ చేసిన కృషి అమోఘమని, అది ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు.అంబేద్కర్ స్ఫూర్తితోనే 'నారీ శక్తి వందన్ అభియాన్ అని, నాడు మహిళా సాధికారత కోసం అంబేద్కర్ ప్రతిపాదించిన 'హిందూ కోడ్ బిల్లు' స్ఫూర్తితోనే, నేడు ప్రధాని నరేంద్ర మోదీ మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి వందన్' బిల్లును తీసుకువచ్చారని ఆమె గుర్తు చేశారు.అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దొంతి దేవేందర్ రెడ్డి, రావు పద్మ రెడ్డి, జిల్లా పదాధికారులు సంద్ర మధు, ఆకుల శ్రీకాంత్ పటేల్, నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, రాధారపు శివ కుమార్, బొమ్మసాని అనిల్ యాదవ్, పిట్టల ధనలక్ష్మి , జరీన, సంపత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, కల్యాణ్, శ్రీకాంత్, మురళీ,జితేందర్, రఘుపతి, జిల్లా నాయకులు కురిమిండ్ల సదానందం, రాజ్ కుమార్, అంజీవర్ధన్ రెడ్డి, వివిధ విభాగాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొప్ప దార్శనికుడు అంబేద్కరుడు

- ఆయన సేవలు చిరస్మరణీయం.
- చరిత్ర ఉన్నంతకాలం ఆయన గుర్తుండిపోతాడు.
- ఆయన జీవితం సమాజానికి ఆదర్శప్రాయం.
- అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.
- గ్రామ సర్పంచ్ డివై. చిన్న నరసింహులు.
- ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.









లోకల్ గైడ్/తాండూర్: అంబేద్కర్ భారతదేశానికే కాకుండా ప్రపంచంలోనే పేరు ప్రతిష్టలు గాంచిన గొప్ప దార్శనికుడు అని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై నరసింహులు పేర్కొన్నారు.మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలో అంబేద్కర్135వ జయంతి వేడుకలను యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ డివై ప్రసాద్, వార్డు సభ్యులు వెంకటకృష్ణ, నహీం, పంచాయతీ కార్యదర్శి లాలప్ప, క్రాంతి యువజన సంఘం నాయకులు ఎర్ర రవీందర్,మామిల్ల వెంకయ్య, న్యాయవాది ఎల్లారెడ్డి, రియాజ్, ఎర్ర బాలప్ప,అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు ఎం. బాలరాజ్, సభ్యులు,పలువురు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ హాజరయ్యారు.అనంతరం గ్రామ సర్పంచ్ నర్సింహులు, ఎస్సై ప్రశాంత్ వర్ధన్, యూత్ సభ్యులు పలువురు మాట్లాడుతూ... బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. ముఖ్యంగా సమ సమాజ నిర్మాణం కోసం ఆయన పాడిన కష్టాలు మాటల్లో వివరించలేనివన్నారు. నాడు సమాజంలో పేరుకుపోయిన అసమానతలను తొలగించేందుకు బాల్య దశనుంచే చదువును ఆయుధంగా మార్చుకొని సమ సమాజ స్థాపనకు పాటుపడ్డారన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగంలో కుల, మత, వర్గ భేదం లేకుండా ప్రతి పౌరునికి హక్కులు కల్పించాలని తెలిపారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ ముందుకు సాగాలని సూచించారు.

### పీడితుల పక్షపాతి బాబాసాహెబ్.

భారతదేశంలో అనాదిగా పాతుకుపోయిన కులవ్యవస్థ, అంటరానితనం, అస్పృశ్యత అనే అనాగరిక శిక్షలు బడుగు, బలహీనవర్గాలను దీనస్థితికి దిగజార్చాయి. ఇలాంటి సమాజంలో పుట్టిన ఓ ధ్రువతార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. ఆయన 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలోని అంబేవాడలో జన్మించాడు. అంటరాని 'మహర్ కులం'లో పుట్టి బాల్యం దశలో అనేక అవమానాలను ఎదుర్కొన్నారు. బరోడా మహారాజు ఆర్థిక సహాయంతో విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించారు. అనంతరం భారతదేశానికి తిరిగి వచ్చి ఆయన ఆస్థానంలోనే ఉద్యోగంలో చేరారు. ఆఫీసులో నౌకర్లు అస్పృశ్యుడుగా చూడడం పెద్ద అవమానంగా భావించారు. దీంతో సామాజిక వివక్షపై పోరాడాలని సంకల్పించారు. దళితుల మంచినీటి కోసం మహారాష్ట్రలోని నాసిక్ లో చేసిన 'మహద్ చెరువు' పోరాటం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇది భారతదేశంలోనే మొదటి మానవ హక్కుల ఉద్యమం. ఆలయాల ప్రవేశాలు, పాఠశాలలో చదువు, తాగునీరు బడుగు, బలహీన వర్గాలకు అందాలని పట్టుప ట్టారు. 1927లో సైమన్ కమిషన్ ముందు దళిత జాతి సమస్యలను మొట్టమొదిసారిగా నివేదించారు. అంతేకాకుండా అంబేద్కర్ 'అఖిల భారత దిగువ కులాల సమైక్య' ను స్థాపించి వారి ఉన్నతికై పోరాటం చేశారు. ఇంగ్లాండులో మూడు రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొని దళితుల సమస్యలను బ్రిటిష్వారి దృష్టికి తీసుకెళ్లారు. అంబేద్కర్ ' బహిష్కృత భారతీ' అనే పత్రికలో తిలక్ అంటరానివాడిగా పుట్టి ఉంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు' అనే వారు కాదు. 'అస్పృశ్యత నివారణ నా జన్మ హక్కు'ని నినాదించేవాడని రాశారు. ఇది ఆనాడు భారతీయ సమాజంలో కులతత్వ వాదులచే అంబేద్కర్ అనుభవించిన బాధను తెలుపుతుంది. 1924లో సమానత్వ సాధనకై 'సమతా సైనిక్ దళ్' అనే సంస్థను ఏర్పాటు చేశారు. యువతలో వ్యక్తిగత క్రమశిక్షణ నేర్పిస్తూ, అగ్రకులదాడులను ఎదుర్కొనే విధంగా తయారు చేశారు. 'మూక్ నాయక్' అనే పత్రికను నడిపి 'దేశ మూలవాసుల చరిత్ర'ను వెలికితీశారు. అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో అందరినీ సంఘటితం చేశాయి. అస్పృశ్యత, అంటరానితనం వంటి సమస్యల పరిష్కారంలో గాంధీతో అంబేద్కర్ విభేదించారు. భారత రాజ్యాంగ రచన కమిటీకి అధ్యక్షత వహించి అన్నివర్గాల ప్రజల ఆకాంక్షలను అందులో చేర్చి భారత రాజ్యాంగ పితగా వెలుగొందారు. పీడనానికి గురైన వర్గాలకు రిజర్వేషన్స్ కల్పించారు. అగ్రకులాల కుట్రలను ఛేదించి అందరికీ ఓటు హక్కును కల్పించారు. అంతేకాకుండా స్వాతంత్ర్య అనంతరం మీరు నెహ్రూమంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా ఉంటూ స్త్రీల ఆస్తి హక్కుల కోసం పోరాటం చేసిన ఘనత అంబేద్కర్ కె దక్కిందని కొనియాడారు.అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు కృషి.త్వరలోనే పెద్దేముల్ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ డివై నరసింహులు హామీ ఇచ్చారు. పాలకవర్గం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి అందరి ఆమోదం మేరకు స్థలం కేటాయించేందుకు ప్రయత్నం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఓమ్ల నాయక్ తాండా సర్పంచ్ సుమిత్ర రాథోడ్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎం. బాలరాజ్,ఉపాధ్యక్షుడు పిల్లి రాజు. కార్యదర్శులు నరహరి,పురుషోత్తం,వెంకటేశం,సభ్యులు కే. బాలరాజు, డేవిడ్,కృష్ణ, సంజీవ్,వెంకట్,తలారి రాజు,అవ్వ రమేష్,పాండు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**మహిళలను కోటీశ్వరులు చేయాలనేది ప్రభుత్వ సంకల్పండ**

**ప్రతిభతో మహిళలు మార్కెటింగ్ లో రాణించాలిడ**

**టాస్క్, వీ హబ్ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలుడ**

**రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావు .**



పెద్దపల్లి, ఏప్రిల్.14(లోకల్ గైడ్)పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీ హబ్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మంగళవారం రోజున ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావు



### ఈసందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...

మహిళలు స్వయం శక్తితో ఎదిగి పారిశ్రామికవేత్తలుగా రాణించేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని తెలిపారు. వీ హబ్ మహిళా నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఆదాయ మార్గాలను మెరుగుపరుచుకొని స్వంత వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన శిక్షణ అందించబడుతుందని తెలిపారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్‌లో గుర్తింపు వచ్చేలా బ్రాండింగ్, ప్యాకేజింగ్, నాణ్యతా ప్రమాణాలపై నిపుణులచే అవగాహన కల్పించబడుతుందని పేర్కొన్నారు. ఉత్పత్తులను సమర్థవంతంగా విక్రయించడానికి అవసరమైన మార్కెటింగ్ నైపుణ్యాలు, పోటీ పరిస్థితులను ఎదుర్కొనే విధానాలపై కూడా శిక్షణ అందించబడుతుందని తెలిపారు. గృహిణులతో పాటు డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థినులకు సాఫ్ట్ స్కిల్స్, ఉపాధి నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని వివరించారు. మహిళలు కేవలం ఉత్పత్తుల తయారీదారులుగానే కాకుండా వాటిని మార్కెట్ చేసే స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని విజయరమణ రావు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనేది ప్రభుత్వ సంకల్పం అన్నారు. నాడు 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాల సభ్యులకు కాంగ్రెస్ పాలనలో అమలు చేసిన పావలా వడ్డీ, జీరో వడ్డీ రాయితీ రూ 3100 కోట్లు ఎగ్గొట్టారని మండిపడ్డారు. తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జీరో వడ్డీ రాయితీ మహిళా సంఘాల ఖాతాల్లో బ్యాంకుల్లో జమ చేశామని గుర్తు చేశారు. ఇందిరా క్రాంతి పథకం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచి ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ఆర్థిక చేయూతనిచామని, తద్వారా మహిళలు పారిశ్రామిక వేత్తలు ఎదిగేలా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. టిఫిన్ సెంటర్లు, కుట్టు కేంద్రాలు, పిండివంటల తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసుకుని మహిళలు తయారు చేసిన వస్తువుల బ్రాండ్లు ఇతర దేశాలకు ఎగుమతి చేసేలా ప్రోత్సహించిన ఘనత కాంగ్రెస్ సర్కార్ దేనని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏడాదిన్నర కాలంగా టాస్క్ కేంద్రం ద్వారా అనేక మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చి , ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు కార్పోరేట్ కు ధీటుగా అందుతున్నాయని, రాష్ట్రంలో నెంబర్ వన్ స్థాయికి జిల్లా ఆసుపత్రి సేవలు నిలిచాయని కొనియాడారు. వచ్చే డిసెంబరు లోగా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంకల్పిస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా ఆసుపత్రిలో ఎంఆర్ఐ, సిటీ స్కాన్ సేవలు అందుబాటులోకి తెస్తామని, అందుకు సహకరించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. పెద్దపల్లి నుండి సబ్బితం వరకు రోడ్డు విస్తరణ చేపట్టి నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## మాగనూర్ లో ఘనంగా అంబేడ్కర్ జయంతి



నారాయణపేట ఏప్రిల్ 14:( లోకల్ గైడ్): అంబేద్కర్ జయంతి వేడుకలను మాగనూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సగరం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ కు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదు ఆయన యావత్ భారతదేశానికి గర్వకారణం అన్నారు. నేడు ఆయన అందించిన భారత రాజ్యాంగ పలాలు ప్రతి ఒక్కరికి రక్షణగా నిలుస్తున్నాయన్నారు. సమాజంలో అసమానతలు తొలగి, అందరు సమానంగా ఎదగాలని అంబేద్కర్ కలలు కన్నారనీ అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు తంగిడి వెంకటయ్య, బైరంపల్లి నారాయణ, గ్రామ పెద్దలు కమ్మరి దేవేంద్రప్ప, చాకలి లింగప్ప, అలంకుంట ఆంజనేయులు, అంబేద్కర్ సంఘం నాయకులు సగరం మధు, మహేష్, సతీష్, శంకర్, పవన్, ఎల్లప్ప, అయిలప్ప, వాసు, అర్జున్, రవి, మధు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ కు సిపిఎం నాయకుల నివాళి



నారాయణపేట ఏప్రిల్ 14:( లోకల్ గైడ్):మాగనూరు మండల కేంద్రంలో మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సిపిఎం నాయకులు అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు, సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే నరసింహ, పి బాలరాజ్ బ్యాగరి నరసింహులు, భాస్కర్ ,రాఘవేంద్ర ,వాకిటి హనుమంతు, మంగలి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ కు అధికారుల ఘన నివాళి



నారాయణపేట ఏప్రిల్ 14:( లోకల్ గైడ్):మాగనూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ చిత్ర పటానికి తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు అందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు.ఆయన చూపిన బాటలో నడవాలని ఆయన ఆశయాలు నెరవేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా అంబేడ్కర్ జయంతి



శంషాబాద్, ఏప్రిల్ 14; ( లోకల్ గైడ్):భారత రాజ్యాంగ నిర్మాత బడుగు భవిష్యత్తు, ప్రదాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు శంషాబాద్ పట్టణంతోపాటు మండలంలోని వివిధ ప్రాంతాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు ఘన నివాళి తో సమర్పించారు. వివిధ రాజకీయ పక్షాల నాయకులు, యువజన సంఘాలు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\